నేటి నిజం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 21-1-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:133 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

ఆప్యాయత ప్రేమలు
ఆర్థికం చుట్టు
అన్నీ నేడు బంధాలు
ఆకురాలె చెట్టు.
విస్తరించే వ్యాపారం
వినిమయ విధానాలు
ప్రమాదం ఎంతైనా
ప్రభుత్వం ప్రధానాలు.

-వేల్పుల నారాయణ
website2:www.netinijam.com 8340483475

అదనపు కట్నం కోసం భార్యను చంపిన భర్తకు ఉరిశిక్ష

- నాంపల్లి క్రిమినల్ కోర్టు సంచలన తీర్పు

హైదరాబాద్ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అదనపు కట్నం కోసం భార్యను చంపిన భర్తకు నాంపల్లి క్రిమినల్ కోర్టు ఉరిశిక్ష విధించింది. 2018 కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. 2018లో భవానీ నగర్ పీఎస్ పరిధిలో నివాసం ఉండే ఇంజామ్ హక్ తన భార్యను అత్యంత కిరాతకంగా చంపేశాడు. అదనపు కట్నం కోసమే తన భార్యను ఇంజామ్ హత్య చేశాడని తేలడంతో పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. ఈ క్రమంలో ఈ కేసు విచారణ జరిపిన నాంపల్లి క్రిమినల్ కోర్టు.. తాజాగా నిందితుడికి ఉరిశిక్ష విధించింది.

శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు ముహూర్తం సమీపిస్తున్న వేళ...

అయోధ్యలో కల్లోలం సృష్టిస్తాం..

వరుసగా ఉగ్రవాద సంస్థల నుంచి బెదిరింపులు

-అప్రమత్తమయిన భద్రతా బలగాలు.. అయోధ్యలో హైఅలర్ట్

లక్నో జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు ముహూర్తం సమీపిస్తున్న వేళ.. ఉగ్రవాద సంస్థల నుంచి వరుసగా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. అయోధ్యలో విధ్వంసం సృష్టిస్తామని ఇప్పటికే ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హెచ్చరించాడు. తాజాగా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద ముఠా జైషే మహ్మద్ కూడా అయోధ్యలో కల్లోలం సృష్టిస్తామని బెదిరింపులకు పాల్పడింది. బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనలను ప్రస్తావిస్తూ కల్లోల పరిస్థితులు తప్పవని హెచ్చరించింది. దాంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. అయోధ్యలో హైఅలర్ట్ ప్రకటించాయి. ప్రస్తుతానికి పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, భద్రతా పరంగా అన్ని ఉగ్రవాద సంస్థల నుంచి వరుసగా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. అయోధ్యలో విధ్వంసం సృష్టిస్తామని ఇప్పటికే ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హెచ్చరించాడు. తాజాగా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద ముఠా జైషే మహ్మద్ కూడా అయోధ్యలో కల్లోలం సృష్టిస్తామని బెదిరింపులకు పాల్పడింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు ముహూర్తం సమీపిస్తున్న వేళ.. ఉగ్రవాద సంస్థల నుంచి వరుసగా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. అయోధ్యలో విధ్వంసం సృష్టిస్తామని ఇప్పటికే ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హెచ్చరించాడు. తాజాగా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద ముఠా జైషే మహ్మద్ కూడా అయోధ్యలో కల్లోలం సృష్టిస్తామని బెదిరింపులకు పాల్పడింది. బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనలను ప్రస్తావిస్తూ కల్లోల పరిస్థితులు తప్పవని హెచ్చరించింది. దాంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. అయోధ్యలో హైఅలర్ట్ ప్రకటించాయి. ప్రస్తుతానికి పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, భద్రతా పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని నిఘా వర్గాలు వెల్లడించాయి. గత ఏడాది జనవరి 26 సందర్భంగా కూడా జైషే ఇలాంటి బెదిరింపులకు పాల్పడింది. రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్యలో భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఉత్తర్‌ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ ఇటీవల ముగ్గురు ఖలిస్థానీ సానుభూతిపరులను అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలోనే పన్నూ శుక్రవారం హెచ్చరికలు పంపాడు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో విధ్వంసం సృష్టిస్తామని, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తామని బెదిరించాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గవర్నర్ తమిళిసై ట్విట్టర్ అకౌంట్ సేఫ్

హైదరాబాద్ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గవర్నర్ తమిళిసై ట్విట్టర్ అకౌంట్ హ్యాక్‌పై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. అకౌంట్ సెక్యూర్డ్‌గా ఉన్నట్లు తెలిపారు. దీంతో గవర్నర్ తమిళిసై ప్రొఫైల్ పిక్‌ను అప్‌డేట్ చేశారు. ఈ నెల 14న గవర్నర్ ట్విట్టర్ (ఎక్స్) ఖాతాను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసిన విషయం తెలిసిందే. రాజ్‌భవన్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదుచేశారు. దర్యాప్తులో భాగంగా దేశంలోని మూడు ఐపీ అడ్రస్‌ల నుంచి ఆపరేట్ అయినట్లు గుర్తించారు. హాత్‌వే, యాక్ట్ సహా మరో ఇంటర్నెట్ సర్వీస్ ద్వారా గవర్నర్ తమిళిసై ట్విట్టర్ ఖాతాను హ్యాక్ చేసేందుకు ప్రయత్నించినట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో ఆ ఐపీ అడ్రస్‌ల వివరాలు ఇవ్వాలని సర్వీస్ ప్రొవైడర్లను పోలీసులు కోరారు. వివరాలు అందిన వెంటనే నిందితులను పట్టుకుంటామని వెల్లడించారు. హ్యాక్‌కు గురైన సమయంలో గవర్నర్ ట్విట్టర్ అకౌంట్ ప్రొఫైల్ ఖాళీగా కనిపించిన విషయం తెలిసిందే.

లండన్ టూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి

-థేమ్స్ రివర్ పాలక మండలితో చర్చలు

- రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు సహకారం

హైదరాబాద్ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మూసీ నది పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఇతర దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను తెలుసుకునేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి లండన్ లో పర్యటించారు. లండన్ లోని థేమ్స్ నదిని సందర్శించారు. థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరును, అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం అక్కడి థేమ్స్ రివర్ పాలక మండలి, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ అధికారులు, నిపుణులతో దాదాపు మూడు గంటల పాటు చర్చలు జరిపారు. దశాబ్దాలుగా వివిధ దశల్లో థేమ్స్ నదీ తీరం వెంట చేపట్టిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను అక్కడి కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ సియాన్ ఫోస్టర్, ఫోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హెడ్ రాజ్ కెహల్ లివీ సీఎంకు వివరించారు. అందులో భాగంగా ఎదురైన సవాళ్లు, పరిష్కారాలు, ఖర్చయిన నిధులు, భాగస్వామ్యమైన సంస్థలు, అందంగా తీర్చిదిద్దేందుకు అనుసరించిన అత్యుత్తమ విధానాలన్నీ ఈ సందర్భంగా చర్చించారు. 'నదులు, సరస్సులు, సముద్ర తీరం వెంట ఉన్న నగరాలన్నీ చారిత్రాత్మకంగా అభివృద్ధి చెందాయి. హైదరాబాద్

సిటీకి అటువంటి ప్రత్యేకత ఉంది. అటు మూసీ నది వెంబడి, ఇటు హుస్సేన్ సాగర్ చుట్టూ, ఉస్మాన్ సాగర్ లాంటి నదీ వ్యవస్థ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందింది. పునరుజ్జీవ ప్రాజెక్టు ద్వారా తిరిగి మూసీకి పునర్వైభవం తీసుకు వస్తే నదులు, సరస్సులతో హైదరాబాద్ మరింత శక్తివంతంగా తయారవుతుంది...' అని ముఖ్యమంత్రి వివరించారు.

తన విజన్ 2050కు అనుగుణంగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి లండన్ అధికారులు సానుకూలతతో చర్చలు జరిపారు. నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిచ్చినట్లు అక్కడి అధికారులు వివరించారు. నదీ జలాలను సుస్థిరంగా ఉంచటం, ఎంచుకున్న ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనముండే రెవిన్యూ మోడల్ ను ఎంచుకోవాలని చెప్పారు. ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే కొత్త విధానాలు ఎప్పటికప్పుడు గమనించటంతో పాటు, ప్రాజెక్టు నిర్వహణపై నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. హైదరాబాద్ లో మూసీ నదిని పునరుజ్జీవింపజేసేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హామీ ఇచ్చింది. ఇదే సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, వివిధ సంస్థల భాగస్వామ్యంపైనా చర్చించారు. ఈ ప్రాజెక్టుకు నిర్దిష్టమైన సహకారం అందించేందుకు భవిష్యత్తులో మరిన్ని చర్చలు జరపాలని ఇరు పక్షాల మధ్య అంగీకారం కుదిరింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్ మెంట్ అథారిటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, సీఎం స్పెషల్ సెక్రెటరీ బి.అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్, మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ అమ్రాపాలి, ఇన్వెస్ట్ మెంట్స్ అండ్ ప్రమోషన్స్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఎస్ఈ వెంకట రమణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసిన గవర్నర్ తమిళిసై

హైదరాబాద్ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం లక్ష్మణ సమేత సీతారాములను దర్శించుకున్నారు. నవగ్రహ ప్రదక్షిణ చేశారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశంలో ఉన్న అన్ని ఆలయాను శుభ్రం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ అభియాన్ చేపట్టారు. అయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని దేశ ప్రజలను ప్రధాని మోదీ అభ్యర్థించారు. జనవరి 22 నాటికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను శుభ్రం చేయాలని, స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ నెల 12న మహారాష్ట్రలోని నాసిక్‌లో పర్యటించిన ప్రధాని.. శ్రీ కాలారామ్ ఆలయాన్ని శుభ్రం చేసిన విషయం తెలిసిందే.

టీఎస్ఆర్టీసీలో అప్రెంటిస్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల..

హైదరాబాద్ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిపోల్లో అప్రెంటిస్ పోస్టుల భర్తీకి టీఎస్ఆర్టీసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్రెంటిస్ ట్రైనీ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. బీఏ, బీకాం, బీబీఏ, బీసీఏ వంటి ఆనన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన గ్రాడ్యుయేట్లు ఈ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. రాష్ట్రవ్యాప్తంగా నాన్ ఇంజనీరింగ్ అప్రెంటిస్ పోస్టుల్లో 150 ఖాళీగా ఉన్నాయని టీఎస్ఆర్టీసీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 21-30 ఏండ్ల మధ్య వయసు ఉండాలి. ట్రైనింగ్ పీరియడ్ మూడేండ్లు ఉంటుంది. మొదటి సంవత్సరం నెలకు రూ.15వేలు, రెండో సంవత్సరంలో నెలకు రూ.16వేలు, మూడో సంవత్సరంలో నెలకు 17వేలు స్టైఫండ్ అందించనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు http://tsrtc.telangana.gov.in సంప్రదించవచ్చు.

రీజియన్ల వారీగా ఖాళీల వివరాలు..

హైదరాబాద్ రీజియన్ ? 26,సికింద్రాబాద్ రీజియన్ ? 18,మహబూబ్‌నగర్ ? 14,మెదక్ ? 12,నల్గొండ -12,రంగారెడ్డి 12,ఆదిలాబాద్ ? 09,కరీంనగర్ 15,ఖమ్మం ? 09,నిజామాబాద్ 09,వరంగల్ 14

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ చేయాలి

-మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి

హైదరాబాద్, జనవరి 20: భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఉండాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన 2024-25 వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశంలో వివిధ రోడ్లు, భవనాలు, రైల్వే బ్రిడ్జిలు, సినిమా పరిశ్రమకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనలపై ఆ శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. ఇష్టం వచ్చినట్టుగా కాకుండా క్రమ పద్ధతిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆమోదయోగ్యంగా ఉండే విధంగా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు.

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

భూసేకరణకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని, నల్గొండ, హైదరాబాద్ లో కలెక్టరేట్ల నిర్మాణాలు చేపట్టడం, రాష్ట్రంలో ఆర్వోబీలు, ఆర్ యూబీలు, వీయూబీ బ్రిడ్జ్ ల నిర్మాణానికి రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన నిధులు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు.

నంది అవార్డులపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం..

సినిమాటోగ్రఫీ అంశంపై జరిగిన చర్చలో సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను కాపాడాలని అధికారులను ఆదేశించారు.

సామాజిక బాధ్యతలో భాగంగా డ్రగ్స్ వంటి మహమ్మారి వ్యసనాల వ్యతిరేక ప్రచారంలో సినిమా సెలబ్రిటీలు పాల్గొనే విధంగా ఒప్పించే ప్రయత్నం చేయాలని తెలిపారు. నంది అవార్డు లపై క్యాబినెట్ లో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

సినిమా టికెట్ల కంటే థియేటర్‌లో అమ్మే చిరుతిళ్లకు వందరేట్లు వసూళ్లకు పాల్పడుతున్నారని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. చిత్రపురి కాలనీలో ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలున్నాయని వాటిపై తగిన సమయంలో నిర్ణయం తీసుకుందామని తెలిపారు.

దారితప్పిన చంద్రబాబు ప్రయాణిస్తున్న హెలికాప్టర్

అమరావతి జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ దారితప్పింది. సాంకేతిక కారణాల కారణంగా రాంగ్‌రూట్‌లో వెళ్లిపోయింది. ఇది గమనించిన ఏటీసీ సిబ్బంది.. వెంటనే పైలట్‌ను అప్రమత్తం చేశారు. దీంతో సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకున్నారు. రాకదలిరా సభలో పాల్గొనేందుకు ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న చంద్రబాబు.. అక్కడి నుంచి అరకుకు హెలికాప్టర్‌లో బయల్దేరారు. హెలికాప్టర్ బయల్దేరిన కొద్దిసేటికే అందులో సాంకేతిక కారణాల వల్ల సమన్వయ లోపం తలెత్తింది. దీంతో ఏటీసీ ఇచ్చిన రూట్‌మ్యాప్ అర్థం చేసుకోవడంలో పైలట్ గందరగోళానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఒకవైపు వెళ్లాల్సిన హెలికాప్టర్‌ను మరోవైపు తీసుకెళ్లాడు. రాంగ్‌రూట్‌లో హెలికాప్టర్ వెళ్తున్నట్టు గమనించిన ఏటీసీ సిబ్బంది వెంటనే పైలట్‌ను అప్రమత్తం చేశారు. హెలికాప్టర్‌ను వెనక్కి పిలిపించి.. మళ్లీ సరైన మార్గంలో వెళ్లేందుకు అనుమతినిచ్చారు. ఏటీసీ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత హెలికాప్టర్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకులోయకు సురక్షితంగా చేరుకున్నారు.

మెడికల్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి : మంత్రి దామోదర

నాగర్‌కర్నూల్, జనవరి 20: రానున్న విద్యా సంవత్సరం నాటికి నాగర్ కర్నూల్ జిల్లాలోని మెడికల్ కళాశాలలో మౌలిక సదుపాయాలు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

శనివారం మెడికల్ కళాశాలను రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసన సభ్యులు , కలెక్టర్ తో కలిసి మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల భవనాన్ని పరిశీలించారు.

ప్రస్తుతం కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

కొత్తగా ఏర్పడిన నాగర్ కర్నూల్ వైద్య కళాశాలలో వచ్చే అకాడమిక్ సంవత్సరంలో మరికొంత మంది వైద్య విద్యార్థులు కొత్తగా చేరనున్నందున విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సకాలంలో అవసరమైన మేరకు తరగతి గదులు, హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు.

అంతకు ముందు జిల్లా ఆసుపత్రిని సందర్శించి రోగులకు ఇస్తున్న వైద్య సదుపాయం, భోజనం, పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులో ఐసీయూ యూనిట్, చిన్న పిల్లల ఎన్ఐసీయూ, జనరల్ వార్డులను సందర్శించారు. రోగులతో మాట్లాడి వైద్యం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెను ప్రకారం భోజనం అందించాలని సూచించారు. స్థానిక శాసన సభ్యులు కుచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీ కృష్ణ, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ శాంత కుమారి, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజలకు ఏం కావాలో తెలుసుకునేందుకే

ప్రజాపాలన దరఖాస్తులు : మంత్రి పొంగులేటి

హైదరాబాద్, జనవరి 20: ప్రజలకు ఏం కావాలో తెలుసుకునేందుకే ప్రజాపాలన దరఖాస్తులను తీసుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులపై చర్చించామన్నారు. ప్రభుత్వ హామీలు, వాటి స్టేటస్‌పై అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రధానంగా ఇరిగేషన్‌పై దృష్టి సారించామన్నారు. డబుల్ బెడ్రూం స్కీమ్ సంబంధించి భారీగా బిల్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎలా పూర్తి చేయాలో అధికారులతో చర్చించామన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సంక్షేమ పతకాలు అందజేసామన్నారు. రూ.75కోట్లు మేడారం జాతరకు కేటాయించామన్నారు. మరో రూ.35కోట్ల నిధులు విడుదల చేస్తామని చెప్పారు. రాబోయే బడ్జెట్‌లో వరంగల్ జిల్లాకి ఏం కావాలో పొందువరుస్తామన్నారు. గత ప్రభుత్వంలో 59జీవో ద్వారా ఆక్రమించుకున్న భూములను పేదలకు ఇస్తామన్నారు. ఇందిరమ్మరాజ్యంలో ప్రజలకు ఏం కావాలో వాటి సాధనకు పనిచేస్తామన్నారు. కాళోజీ కళా క్షేత్రమాన్ని సాధ్యమైనంత త్వరలో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసి.. ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు.

ప్రభుత్వ భూమి ఒక్క గజం కూడా వదలమన్నారు. ఎవరు ఆక్రమించిన వెనక్కి తీసుకుంటామన్నారు. మరో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజల కోసం పని చేస్తేనే పరిపాలనకు అర్థమన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.

గత ప్రభుత్వంలో నియోజకవర్గాల్లో వందల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. వాటికి నిధులు సమకూర్చడం భారంగా మారిందని, ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజల కోసం అధికారులు పనిచేయాలని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రాజీపడొద్దని అధికారులకు సూచించామన్నారు.

నేటి కందం- నేటికి అందం

త్రిపురయు,మేఘాలయయును
అపురూపపు మణిపురమ్ము-అధినేతలచే
విపులమ్మగు యోచనతో
సపరేటుగ రాష్ట్రములుగ సృష్టింపబడెన్

(21-1-1972 మూడు ఈశాన్య రాష్ట్రాలు ఏర్పడిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

జాతీయ క్రీడాకారులకు ప్రోత్సాహం కరువు : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, జనవరి 20:జాతీయస్థాయిలో క్రీడలు, క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో యునిక్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల పాటు జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక దేశాలు వివిధ క్రీడలను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయి లో గుర్తింపు పొందుతున్నాయని చెప్పారు. మన దేశంలో కేవలం క్రికెట్ అనే క్రీడ మాత్రమే ఉన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని అన్నారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

క్రీడాకారులు ఇలాంటి పోటీలను వేదికగా చేసుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కరాటే పోటీలలో 10 రాష్ట్రాలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు రాజేశ్వరి చౌహాన్, నరేష్, సహదేవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాతృస్వామ్య విధానం ఇండోనేషియా హిందువుల సొంతం !

ద్వీపసముదాయంగా ఉన్న దేశంగా ఇండోనేషియా లేదా ఇండోనీషా మలయ్. ప్రపంచంలోనే అతి పెద్ద మలయ్ ద్వీపాల సముదాయంగా ఇండోనేషియాకు పేరుంది. దాదాపు 18,000 ద్వీపాల సముదాయంగా విస్తరించబడిన ఇండోనేషియాలో వర్షారణ్యాలతో కూడి 'ది ఎమరాల్డ్ ఆఫ్ ది ఈక్వేటర్'గా పిలువబడుతున్నది. భారత్ – చైనా, ఆస్ట్రేలియా మధ్య, ఫసిపిక్ సముద్రాల్లో విస్తరించి ఉన్నది. ప్రపంచంలోనే అత్యధిక ముస్లిమ్ జనాభాను కలిగిన దేశంగా, మొత్తం జనాభాలో 4వ స్థానంలో ఉన్న ఇండోనేషియా రాజధాని జకార్తా నగరం. భిన్నత్వంలో ఏకత్వమే నినాదంగా ఉన్న ఇండోనేషియా జనాభా 23.5 కోట్లతో హిందూ, బౌద్ధ మత ప్రభావాలతో సకల మతాల మేలుకలయికగా వర్ధిల్లుతున్న దేశంగా పేరుగాంచింది. ఇండోనేషియాలో 89 శాతం ముస్లిమ్‌లు, 9 శాతం క్రైస్తవులు, 7 శాతం హిందువులు, 2 శాతం బౌద్ధుల సమాజం శాంతియుత సహజీవనాలను కొనసాగిస్తున్నారు.

ఇండోనేషియా హిందువుల్లో మాతృస్వామ్య ప్రత్యేకతలు:

మైనారిటీ వర్గమైనప్పటికీ ఇండోనేషియాలో హిందుత్వం వీరాజిల్లుతున్నది. క్రీస్తుశకం 1వ శతాబ్దంలో దక్షిణ భారత వ్యాపాలవేత్తలు, నావికులు, పూజారుల ద్వారా ఇండోనేషియాలోకి హిందుత్వం ప్రవేశించింది. ముస్లిమ్ మెజారిటీ దేశంగా ఎదిగిన తర్వాత అనేక ద్వీపాల నుంచి హిందూమతం అదృశ్యం అయ్యింది. ఇండోనేషియాలోని కులవ్యవస్థ సమానత్వ పునాదుల మీద నిలబడి లింగ సమానత్వంతో వర్ధిల్లుతున్నది. ఇండియాకు విరుద్ధంగా ఇండోనేషియాలోని అన్ని కులస్థులకు దేవాలయాల్లో ప్రవేశాన్ని కల్పించాయి. బాలి నగరంలోని అతి పెద్ద బెసాకి దేవాలయ ప్రాంగణంలో అన్ని కులాలకు సంబంధించిన పూర్వీకుల ఆలయాలు నిర్మితమై పూజలు నిర్వహించబడుతున్నాయి. అంటరానితనమే కనిపించని ఇండోనేషియా హిందూ సమాజంలో బ్రాహ్మణేతరులు, మహిళలు కూడా పూజారుగా ఆలయాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. ఇండోనేషియా హిందువులు తమ వృత్తులను, కులాలను కూడా ఇష్టానుసారం మార్చుకునే సంప్రదాయం కొనసాగుతున్నది. ఇండియాలో 6 శాతం మాత్రమే కులాంతర వివాహాలు జరిగితే, ఇండోనేషియాలో కులాంతర వివాహాలు సర్వ సాధారణమే కాదు ప్రజామోదం పొందివి కూడా. ఇండోనేషియా హిందువులు వివాహం తర్వాత భార్య కులాన్ని అనుసరిస్తూ భర్తలు తమ ఆచారాలను మార్చుకుంటారు.

ఇండోనేషియా హిందువుల జీవన విధానం:

బాలి ద్వీపంలో 87 శాతం హిందువులు ఉండగా ఆ ప్రాంతంలో 2 లక్షల హిందూ మందిరాలు ఉండగా దాదాపు 200 మందికి లేదా ప్రతి 40 – 60 కుటుంబాలకు ఒక ఆలయం ఉంటూ దేవుళ్లు నిత్య పూజలు అందుకుంటారు. బాలి పరిధి దాటితే ముస్లిమ్ మెజారిటీ హిందూయేతరులు కన్పిస్తారు. ఇండోనేషియా వ్యాప్తంగా హిందూ సంస్కృతి విస్తరించి గౌరవించబడుతున్నది. గణేశుడు వివేకానికి గుర్తుగా ప్రస్తావిస్తూ పలు యూనివర్సిటీ లోగోల్లో గణపతి చిత్రం ఇమిడి ఉంటుంది. సాంప్రదాయ నృత్యాల ద్వారా మహాభారతం, రామాయణం ప్రదర్శించబడతాయి. ఇండోనేషియా సంస్కృతిలో శివుడు, విష్ణువు, గణేష, సీత, హనుమ, అంగద్ దేవతా విగ్రహాలు ఇమిడిపోయాయి. రాజధాని జకార్తాలోని ప్రధాన కూడలిలో అర్జునుడి విజయ అశ్వ విగ్రహం ఉంటూ భగవద్గీత బోధనలను గుర్తు చేస్తుంది. ముస్లిమ్ మెజారిటీ ఉన్న ఇండోనేషియా జాతీయ చిహ్నంలో విష్ణు వాహనమైనా గరుడ పక్షి ఉండడం విశేషంగా పేర్కొనాలి. ఇండోనేషియా హిందూ మహిళలు తమ ముఖాన్ని కప్పుకునే దుపట్టాలు వాడకుండా పురుషులు వాడుకునే షర్టులు, స్కర్టులను మహిళలు ధరిస్తారు. ఉద్యోగ ఉపాధుల్లో కూడా లింగ సమానత్వం (50 – 50 శాతం) కనిపిస్తుంది. భారత్‌లో మహిళలకు 24 శాతం మాత్రమే ఉద్యోగ ఉపాధులు కల్పించబడుతున్నాయని గమనించాలి. భారత్‌లో 95 శాతం అరేంజ్డ్ మ్యారేజెస్ జరిగితే, ఇండోనేషియాలో 75 శాతానికి పైగా ప్రేమ వివాహాలు జరుగుతాయి.

ఇండోనేషియాలో హిందువులు మైనారిటీ అయినప్పటికీ, వారి రోజువారి జీవన విధానాల్లో హిందుత్వ ప్రభావం అధికంగా కనిపిస్తుంది. బాలి వెలుపలి ప్రాంతాల స్వదేశీమతాలు తమను హిందువులుగా చెప్పుకుంటారు. దీనికి భిన్నంగా భారత్‌లో కొన్ని కులాలు క్రిస్టియన్ మతంలోకి మారుతూ ఉండడం గమనిస్తున్నాం. ఇండోనేషియాలో కనిపించిన లింగ సమానత్వం, కులమతాల సమానత్వం, కుటుంబంలో మహిళలకు సమాన ప్రాధాన్యం, మాతృస్వామ్య ఆచారాలు మన భారత హిందుత్వానికి ఆదర్శం కావాలని కోరుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

అత్యధునాతనమైన బోయింగ్ ఇండియా ఇంజినీరింగ్ & టెక్నాలజీ సెంటర్ కేంపస్‌ను కర్నాటకలోని బెంగళూరులో ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 20:అత్యధు నాతనమైనటువంటి బోయింగ్ ఇండియా ఇంజినీరింగ్ ఉ టెక్నాలజీ సెంటర్ (బిఐఇటిసి) కేంపసు ను కర్నాటక లోని బెంగళూరు లో ఈ రోజు న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. 1,600 కోట్ల రూపాయల పెట్టుబడి తో నిర్మాణం పూర్తి అయిన ఈ 43 ఎకరాల విస్తీర్ణం లో ఏర్పాటైన కేంపస్ యుఎస్ఎ కు వెలుపల బోయింగ్ పెట్టిన అతి పెద్ద పెట్టుబడి అని చెప్పాలి. శరవేగం గా వృద్ధి చెందుతున్నటువంటి దేశ విమానయాన రంగం లో భారతదేశం లో వివిధ ప్రాంతాల యువతులు అధిక సంఖ్య లో ప్రవేశించడాని కి వీలుగా వారిని ప్రోత్సహించాలన్న లక్ష్యం తో రూపుదిద్దిన బోయింగ్ సుకన్య కార్యక్రమాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భం లో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ గుండా ప్రధాన మంత్రి కలియతిరుగుతూ, సుకన్య లబ్ధిదారుల తో భేటీ అయ్యారు.

భారతదేశం లో విమానయాన రంగం వృద్ధి పై ప్రధాన మంత్రి చూపుతున్న శ్రద్ధ ను మరియు బోయింగ్ సుకన్య కార్యక్రమాన్ని ఈ రోజు న ప్రారంభించడం లో ఆయన పోషించిన పాత్ర ను బోయింగ్ కంపెనీ సిఒఒ స్టెఫనీ పోప్ గారు హర్షించారు. నిరంతర సమర్థన ను అందిస్తున్నందుకు ఆమె కృతజ్ఞత ను వ్యక్తం చేసి, ఏరోస్పేస్ యొక్క భవిత ను తీర్చిదిద్దడం లో కలసికట్టు గా ముందంజ వేయాలని ఆశ పడుతు న్నట్లు చెప్పారు. ఈ క్రొత్త కేంపస్ బో యింగ్ యొక్క ఇంజినీరింగ్ వారు త్వాని కి ఒక నిదర్శన గా ఉందని, మరి ఇది భారతదేశం లో ప్రతిభ, సామర్థ్యం ల లభ్యత పట్ల నమ్మకాన్ని నొక్కి చెబుతోందన్నారు. క్రొత్త కేంపస్ యొక్క కార్యకలాపాల ను గురించి ఆమె వివరించారు. ఏరోస్పేస్ ఇండస్ట్రీ లో అగ్రస్థానాని కి భారతదేశాన్ని చేర్చగల ఒక ఇకోసిస్టమ్ ను ఏర్పరచాలన్నదే బోయింగ్ యొక్క ప్రణాళిక అని ఆమె తెలిపారు. అంతిమంగా, బోయింగ్ యొక్క నూతన కేంపస్ 'ఆత్మనిర్భర్ భారత్' తాలూకు ప్రధాన మంత్రి కార్యక్రమం యొక్క అత్యంత అధునాతనమైనటువంటి ఉదాహరణల లో ఒక ఉదాహరణ గా మారుతుంది అని స్టెఫనీ గారు అన్నారు. సుకన్య కార్యక్రమం యొక్క ఆలోచన వచ్చినందుకు గాను ప్రధాన మంత్రి ని ఆమె ప్రశంసించారు. భారతదేశం లో మహిళల కు విమానయాన రంగం లో ఇతోధిక అవకాశాల ను కల్పించడం కోసం బోయింగ్ తీసుకొంటున్న ప్రయాసల ను ఆమె అభినందించారు. "ఈ కార్యక్రమం అడ్డంకుల ను చేధిస్తుంది, మరింత మంది మహిళలు ఏరో స్పేస్ లో ఉ పాధి ని పొందేటట్లుగా ప్రేరణ ను అందిస్తుంది" అని ఆమె చెప్పారు. మిడిల్ స్కూల్స్ లో ఎస్‌టిఇఎమ్ లేబ్స్ ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక లు సిద్ధం అవుతున్నాయి అని కూడా ఆమె వెల్లడించారు. బోయింగ్ మరియు భారతదేశం ల మధ్య భాగస్వామ్యం విమానయాన రంగ భవిత కు రూపురేఖల ను తీర్చిదిద్దగలదు, మరి భారతదేశం లో అలాగే ప్రపంచ దేశాల లో ప్రజల కు ఒక సకారాత్మ కమైన వ్యత్యాసాన్ని చవిచూపగలదన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు.

జనసమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, బెంగళూరు నగరం ఎటువంటి నగరం అంటే అది నూతన ఆవిష్కరణల సంబంధి ఆకాంక్ష ను మరియు కార్యసాధనల ను ముడి వేసేటటువంటి నగరం; అంతేకాదు, భారతదేశం యొక్క సాంకేతిక సత్తా ను ప్రపంచ అవసరాల కు తులతూగేటట్లుగా చేసేది కూడా ను అన్నారు. "ఈ నమ్మకాన్ని బోయింగ్ యొక్క క్రొత్త టెక్నాలజీ కేంపస్ బలపరుస్తుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. క్రొత్త గా ప్రారంభం అయినటువంటి కేంపస్ యుఎస్ఎ కు వెలుపల ఉన్న బోయింగ్ తాలూకు అతి పెద్ద నిలయం అని కూడా ఆయన తెలియ జేశారు. దీని యొక్క విస్తృతి భారతదేశాన్ని బలోపేతం చేయడం ఒక్కటే కాకుండా యావత్తు ప్రపంచం లో విమానయాన సంబంధి బజారు ను కూడా పటిష్ట పరుస్తుంది అని ఆయన స్పష్టం చేశారు.

ప్రపంచ సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన ఉ నూతన ఆవిష్కరణలు, డిజైన్, ఇంకా డిమాండ్ లకు ఉతాన్ని అందించాలన్న భారతదేశం యొక్క నిబద్ధత ను చాటి చెప్పేది గా ఈ కేంద్రం ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఇది 'మేక్ ఇన్ ఇండియా – మేక్ ఫార్ ద వరల్డ్' సంకల్పాన్ని బలపరుస్తుంది అని ఆయన అన్నారు. "భారతదేశం లో ప్రతిభావంతుల పట్ల ప్రపంచాని కి ఉన్న నమ్మకాన్ని ఈ కేంపస్ దృఢతరం చేస్తున్నది" అని ఆయన అన్నారు. రాబోయే కాలాని కి తగిన విమానాన్ని ఒకనాటి కి భారతదేశం ఈ కేంద్రం లో తీర్చిదిద్దగలదన్న నమ్మకాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఆసియా లో కెల్లా అతి పెద్దదైనటు వంటి హెలికాప్టర్ తయారీ కర్మాగా రాన్ని కిందటి సంవత్సరం లో కర్నాటక లో ప్రారంభించుకొన్న సంగతి ని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, కర్నాటక ఒక క్రొత్త ఏవియేశన్ హబ్ గా ఉన్నతి ని సాధించింది అని బోయింగ్ యొక్క నవీన కేంద్రం స్పష్టం గా తెలియ జేస్తోందన్నారు. విమాన యాన పరిశ్రమ లో క్రొత్త నైపుణ్యాల ను ఒడిసిపట్టడం కోసం భారతదేశ యువతీ యువకుల కు ప్రస్తుతం అనేక అవకాశాలు అందుబాటు లోకి వచ్చాయంటూ ఆయన ఈ విషయం లో తన అభినందనల ను తెలియ జేశారు.

ప్రతి ఒక్క రంగం లో మహిళల ప్రాతినిధ్యాన్ని అధికం చేయడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. అంతేకాకుండా, జి–20 కి భారత దేశం అధ్యక్షత వహించిన కాలం లో మహిళ లు కేంద్ర స్థానం లో ఉ ండేటటువంటి అభివృద్ధి సాధన కై భారతదేశం నడుం కట్టింది అని కూడా పునరుద్ఘాటించారు. ఏరోస్పేస్ సెక్టర్ లో మహిళల కోసం క్రొత్త అవకాశాల ను కల్పించడానికి ప్రభుత్వం కంకణం కట్టుకొంది అని ఆయన అన్నారు. "ఫైటర్ పైలట్ లు కావచ్చు, లేదా పౌరవిమానయానం కావచ్చు.. మహిళా పైలట్ ల సంఖ్య లో భారతదేశం ప్రపంచం లో నాయకత్వ స్థానం లో నిలుస్తోంది" అని ప్రధాన మంత్రి సగర్వం గా తెలియ జేశారు. భారతదేశం లో విమానాల ను నడుపుతున్న వారి లో 15 శాతం మంది మహిళలే ఉంటున్నారు, ఇది ప్రపంచ సగటు కంటే 3 రెట్లు ఎక్కువ గా ఉంది అని ప్రధాన మంత్రి సగర్వం గా చెప్పారు. బోయింగ్ సుకన్య కార్యక్రమాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం మారుమూల ప్రాంతాల పేద కుటుంబాల వారి కి పైలట్ కావాలన్న వారి యొక్క కలల ను నెరవేర్చుకోవడం లో సహాయకారి గా ఉంటూనే విమానయాన రంగం లో మహిళల ప్రాతినిధ్యాని కి ఊతాన్ని ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో భాగం గా పైలట్ గా వృత్తి జీవనాన్ని కొనసాగించడాని కి గాను ప్రభుత్వ పాఠశాలలలో కెరియర్ కోచింగ్ మరియు ఇతర వికాస కార్యక్రమాల ను అమలుపరచడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి తెలియ జేశారు.

చంద్రయాన్ యొక్క చరిత్రాత్మక సాఫల్యం భారతదేశం లో యువతీ యువకుల లో విజ్ఞాన శాస్త్రపరమైన మొగ్గ ను అంకురింప చేసింది అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఎస్‌టిఇఎమ్ ఎడ్యుకేశన్ హబ్ భారతదేశాని కి ఉన్న స్థానాన్ని ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, అమ్మాయిలు పెద్ద ఎత్తున ఎస్‌టిఇఎమ్ సబ్జెక్టుల ను ఎంచుకొంటున్నారన్నారు. ప్రపంచం లో మూడో అతి పెద్ద విమానయాన సంబంధి దేశీయ బజారు గా భారతదేశం మారిం దన్నారు. పదేళ్ళ కాలం లో దేశీయ ప్రయాణికుల సంఖ్య రెట్టింపు అయిందని వివరించారు. ఉడాన్ వంటి పథకాలు ఈ పరిణామం లో ఒక పెద్ద పాత్ర ను పోషించాయి అని ఆయన అన్నారు. డిమాండు పెరుగుతున్న కొద్దీ ఈ సంఖ్య ఇంకా వృద్ధి చెందుతుందన్నారు. దీనితో భారతదేశం లో విమానయాన సంస్థ లు మరిన్ని విమానాల కోసం క్రొత్త గా ఆర్డర్ లు పెడుతున్నాయని, తత్ఫ లితం గా ప్రపంచ విమానయాన రం గాని కి క్రొత్త ఊపిరి అందుతోం దన్నారు. "భారతదేశం తన పౌరుల అవసరాల కు ఎక్కడలేని ప్రాధాన్యాన్ని ఇస్తున్నందువల్లనూ, వారి యొక్క ఆకాంక్షల ను దృష్టి లో పెట్టుకొంట న్నందువల్లనూ ఇది చోటు చేసుకొంది" అని ఆయన అన్నారు.

పనితీరులో భారతదేశ సామర్థ్యా న్ని నిరోధించే పేలవమైన కనెక్టివిటీ మునుపటి వైకల్యాన్ని అధిగమిం చడానికి కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టుబడిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం గురించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడారు. భారతదేశం అత్యంత బాగా కనెక్ట్ అయిన మార్కెట్‌లలో ఒకటిగా మారుతోందని ఆయన అన్నారు. 2014లో దాదాపు 70 ఎయిర్‌పోర్టులు ఉండగా, ఈరోజు భారత్‌లో దాదాపు 150 ఆపరేషనల్ ఎయిర్‌పోర్టులు ఉన్నాయని చెప్పారు. విమానాశ్రయాల సామర్థ్యాన్ని గణనీ యంగా పెంచామన్నారు. ఆర్థిక వ్యవస్థ మొత్తం వృద్ధికి, ఉపాధి కల్పనకు దారి తీసే, పెరిగిన ఎయిర్ కార్గో సామ ర్థ్యాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

భారతదేశం పెరిగిన విమానాశ్ర య సామర్థ్యం కారణంగా ఎయిర్ కార్గో రంగం వేగవంతమైన వృద్ధిని ప్రధాన మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశంలోని మారుమూల ప్రాంతాల నుంచి అంతర్జాతీయ మార్కెట్‌లకు ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసిందని ఆయన అన్నారు. "వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగం భారతదేశం మొత్తం వృద్ధికి, ఉపాధి కల్పనకు కూడా ప్రోత్సాహాన్ని ఇస్తోంది" అని శ్రీ మోదీ తెలిపారు.

ప్రభుత్వం విమానయాన రంగం వృద్ధిని కొనసాగించడానికి, వేగవం తం చేయడానికి పాలసీ స్థాయిలో నిరంతరం చర్యలు తీసుకుంటోందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. విమాన ఇంధనానికి సంబంధించిన పన్నులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ప్రోత్సహిస్తోందని, ఎయి ర్‌క్రాఫ్ట్ లీజింగ్‌ను సులభతరం చేసేం దుకు కృషి చేస్తుందన్నారు. విమానాల లీజింగ్, ఫైనాన్సింగ్‌పై భారతదేశం ఆఫ్ షోర్ పై ఆధారపడటాన్ని తగ్గించడానికి గిఫ్ట్ సిటీలో స్థాపించిన ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. మొత్తం దేశంలోని విమానయాన రంగం కూడా దీని వల్ల ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు.

ఎర్రకోట నుండి 'యాహీ సమయ్ హై, సహి సమయ్ హై' అని తాను చేసిన ప్రకటనను గుర్తుచేసుకున్న ప్రధాని... బోయింగ్, ఇతర అంతర్జాతీయ కంపెనీలు తమ వృద్ధిని భారతదేశం వేగవంతమైన పెరుగుద లతో అనుసంధానించడానికి కూడా ఇదే సరైన సమయం అని అన్నారు. రాబోయే 25 ఏళ్లలో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం ఇప్పుడు 140 కోట్ల మంది భారతీ యుల సంకల్పంగా మారిందని ఆయన ఉద్ఘాటించారు. గత 9 సంవత్సరాలలో, మేము సుమారు 25 కోట్ల మంది భారతీయులను పేదరికం నుండి బయటికి తీసుకొచ్చామని, ఈ కోట్లాది మంది భారతీయులు ఇప్పుడు నయా మధ్యతరగతిని సృష్టిస్తున్నారని ప్రధాన మంత్రి తెలియజేశారు. భా రతదేశంలోని ప్రతి ఆదాయ సమూ హంలో పైకి మొబిలిటీ ఒక ట్రెండ్‌గా చూడబడుతుందని ఆయన పేర్కొన్నా రు. భారతదేశ పర్యాటక రంగం విస్త రణ గురించి ప్రస్తావిస్తూ, సృష్టించ బడుతున్న అన్ని కొత్త అవకాశాలను గరిష్టంగా ఉపయోగించుకోవాలని ప్రధాన మంత్రి వాటాదారులను కోరారు. భారతదేశం యొక్క బలమైన ఎంఎస్‌ఎంఈల నెట్‌వర్క్, భారీ టాలెంట్ పూల్, భారతదేశంలో స్థిరమైన ప్రభుత్వ సామర్థ్యాన్ని హైలైట్ చేస్తూ, భారతదేశంలో విమానాల తయారీ పర్యావరణ వ్యవస్థను నిర్మించాల్సిన అవసరాన్ని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. "మేక్ ఇన్ ఇండియా'' ను ప్రోత్సహించే భారతదేశ విధి విధానం ప్రతి పెట్టుబడిదారుని విన్–విన్ సిట్యుయేషన్ అని ప్రధాన మంత్రి అన్నారు.

చమురు మార్కెటింగ్ కంపెనీల ఎన్‌బి 2024కి సంబంధించిన 8.20% తిరిగి చెల్లింపు

న్యూఢిల్లీ, జనవరి 20:భారత ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీల ఎన్‌బి (ప్రత్యేక బాండ్లు) 2024కు సంబంధించిన 8.20% చెల్లించవలసిన బకాయిలు 12 ఫిబ్రవరి, 2024 నాటితో సమానంగా తిరిగి చెల్లించవచ్చు. పేర్కొన్న తేదీ నుంచి దానిపై ఎటువంటి వడ్డీ జమకాదు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రు మెంట్స్ (బదలాయింపు పత్రము) చట్టం, 1881 కింద ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించే రోజును శలవుగా ప్రకటిస్తే, ఆ రాష్ట్రంలో చెల్లింపు కార్యాలయాలు ముందు పనిదినం నాడు తిరిగి చెల్లిస్తాయి.

ప్రభుత్వ సెక్యూరిటీల నిబంధనలు, 2007లోని ఉప నిబంధనలు 24(2) ఉ 24 (3) ప్రకారం గడువు పూర్తి అయిన చెల్లింపును అనుబంధ సాధారణ లెడ్జర్ లేదా రాజ్యాంగ అనుబంధ సాధారణ లెడ్జర్ ఖాతా లేదా స్టాక్ సర్టిఫికెట్ రూపంలో ఉన్న ప్రభుత్వ హామీ పత్రాలను రిజిస్టర్డ్ హోల్డర్ (నమోదైన సంస్థ/ వ్యక్తి) కు చెల్లించాలి. వారి బ్యాంక్ ఖాతాకు సంబంధించిన వివరాలను పొందుపరిచే పే ఆర్డర్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నిధులను స్వీకరించే సదుపాయం ఉన్న బ్యాంకులో హక్కుదారు ఖాతాలోక్రెడిట్ చేయడం జరుగుతుంది.

హామీ పత్రాలకు సంబంధించి చెల్లింపులు చేయడం కోసం, అసలు చందాదారు లేదా అటువంటి ప్రభుత్వ హామీ పత్రాలు కలిగిన తర్వాతి హక్కుదారులు చాలా మందస్తుగానే తమ బ్యాంకు ఖాతాలకు సంబంధి ంచిన తగిన వివరాలను సంబంధి ంచాలి.

అయితే, బ్యాంకు ఖాతా/ ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నిధులను అందుకోవడానికి అవకాశం లేనప్పుడు గడువు తేదీలోగా రుణాన్ని చెల్లించడా నికి వీలుగా హోల్డర్లు (హక్కుదార్లు) ప్రజా రుణ కార్యాలయాలు, ట్రెజరీలు/ సబ్– ట్రెజరీల వద్ద, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల (వడ్డీ చెల్లింపు కోసం వారు రాతపూర్వకంగా/ నమోదు అయి ఉన్నప్పుడు) సక్రమంగా విడుదల చేసిన హామీ పత్రాలను తిరిగి చెల్లించడానికి గడువు తేదీకి 20 రోజుల ముందుగా సమర్పించ వచ్చు.

పైన పేర్కొన్న చెల్లింపుల కార్యాల యాల నుంచి డిశ్చార్జ్ విలువను పొందే ప్రక్రియకు సంబంధించిన వివరాలను పొందవచ్చు.

ఇండోర్‌లోని జైన్ ట్రస్ట్ అనాథాశ్రమం పిల్లలకు చిత్రహింసలు

ఇండోర్ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: అనాథశ్రమంలో పిల్లలకు చిత్రహింసలు పెట్టిన ఘటన మధ్యప్రదేశ్‌లో సంచలనం సృష్టిసో ంది. తాజాగా ఓ అనాథాశ్రమా న్ని(తనిఖీలో భయంకర విషయాలు వెలుగు చూశాయి.

ఇండోర్‌లోని వాత్సల్యాపురం ప్రాంతంలో జైన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ అనాథాశ్రమం నడుస్తోంది. దీనిని గతవారం శిశు సంక్షేమ కమిటీ బృందం తనిఖీ చేసింది. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు బయటకి వచ్చాయి. అనాథాశ్రమంలో పని చేస్తున్న సిబ్బంది 21 మంది చిన్నారులను చిత్రహిం న్‌లకు గురి చేసినట్లుగా అధికారులు గుర్తించారు. పిల్లలను విచారించగా.. చిన్న తప్పులకు దారుణంగా కొట్టేవారని తెలిపారు. బట్టలు విప్పించి తలకిందులుగా వేలాడదీసి వాతలు పెట్టినట్లు చిన్నారులు ఏడుస్తూ చెప్పారు. వారి శరీరంపై వాతలు ఉ న్నట్లు అధికారులు గుర్తించారు. మరికొంత మంది సిబ్బంది ఎండుమి రపకాయలను కాల్చి పొగ పీల్చమని చిన్నారులను బలవంతం చేసేవారు. ప్యాంట్‌లో మలవిసర్జన చేసుకున్న బాలుడికి రెండు రోజులు ఆహారం ఇవ్వకుండా వాష్ రూంలో బంధించారు.

అయోధ్యకు ప్రత్యేక విమానంలో చేరుకున్న తిరుపతి లడ్డు..

తిరుపతి, జనవరి 20:కళియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి ఎంతో ప్రత్యేకత ఉంది.. భక్తుల నుంచి భారీ డిమాండ్ ఉ ంటుంది.. అయితే, ఇప్పుడు అయోధ్యకు చేరుకున్నాయి శ్రీవారికి ఎంతో ప్రీతికరమైన లడ్డూలు.. దేశమంతా రామనామంతో మారుమ్రోగనున్న వేళ.. రామజన్మభూమి తీర్థ ట్రస్ట్.. శ్రీవారి లడ్డూ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయనుంది. అయోధ్యకు పంప ించడానికి ప్రత్యేకంగా లక్ష లడ్డూలను తయారు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం నేటి ఉదయం తిరుమల నుంచి తిరుపతి ఎయిర్‌పోర్ట్‌కు తరలించింది. ఇక, తిరుపతి ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక కార్గో ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా అయోధ్యకు తరలించారు. కాగా, అయోధ్యలో శ్రీరామ చంద్ర మూర్తి ఆలయ ప్రారంభోత్సవానికి లక్ష లడ్డూలు పంపిణీ చేయాలని పాలకమ ండల నిర్ణయం తీసుకుంది.. దాని అనుగుణంగా లడ్డూలను తయారు చేసి ప్రత్యేకంగా ప్యాకింగ్ చేయించారు.. ఈ రోజు తిరుపతి విమానాశ్రయాని నుండి ఉదయం ప్రత్యేక కార్గో ఎయిర్ క్రాఫ్ట్ ద్వారా అయోధ్యకు చేర్చారు టీటీడీ అధికారులు.. తర్వాత రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ అధికారులకు అందజేశారు.

దాదాపు 2 లక్షల వికసిత భారత్ ఆరోగ్య శిబిరాల్లో 5 కోట్లు దాటిన మొత్తం సందర్శనలు

న్యూఢిల్లీ, జనవరి 20:ప్రస్తు తం కొనసాగుతున్న వికసిత భారత్ సంకల్ప్ యాత్ర కింద ఇప్పటి వరకు గ్రామ పంచాయతీలు మరియు పట్టణ స్థానిక సంస్థలలో నిర్వహించిన 1,99,199 ఆరోగ్య శిబిరాల్లో యాత్రికుల సంఖ్య 5,19,35,933కి చేరుకుంది.

ఆరోగ్య శిబిరాల్లో కింది కార్య కలాపాలు నిర్వహించబడుతున్నాయి:

ఆయుష్మాన్ భారత్ – ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబి–పిఎంజేఏవై): వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కోసం ఎంఓహెచ్ ఎఫ్‌డబ్ల్యూ ఫ్లాగ్‌షిప్ పథకం కింద ఆయుష్మాన్ యాప్‌ని ఉపయోగించి ఆయుష్మాన్ కార్డ్‌లు జారీ చేయబడు తున్నాయి మరియు లబ్ధిదారులకు భౌతిక కార్డులు పంపిణీ చేయబడుతు న్నాయి. ఇప్పటి వరకు 48,96,774 ఫిజికల్ కార్డులు పంపిణీ చేశారు.

నిన్న జరిగిన ఆరోగ్య శిబిరాల్లో మొత్తం 4,51,492 ఆయుష్మాన్ కార్డులు జారీ చేయబడ్డాయి. మొత్తంగా ఇప్పటి వరకు 2,61,11 ,405 కార్డులు సృష్టించబడ్డాయి.

క్షయవ్యాధి (టిబి): లక్షణాల కోసం పరీక్షించడం, కఫం పరీక్ష మరియు అందుబాటులో ఉన్న చోట ఎన్ఏఏటి యంత్రాలను ఉపయోగించడం ద్వారా టిబి కోసం రోగుల స్క్రీనింగ్ నిర్వహించబడుతుంది. టిబి ఉన్నట్లు అనుమానించబడిన కేసులను ఉన్నత సౌకర్యాలకు సూచిస్తారు. 65వ రోజు ముగిసే సమయానికి 2,62,05,700 మందికి పైగా స్క్రీనింగ్ చేయబడ్డారు. వీరిలో 9,93,800 మందికి పైగా ఉన్నత ప్రజారోగ్య సౌకర్యాలకు సూచించబడ్డారు.

ప్రధాన్ మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ (పిఎంటిబిఎంఏ) కింద టిబితో బాధపడుతున్న రోగుల కోసం నిక్షయ్ మిత్రస్ నుండి సహాయం పొందడం కోసం సమ్మతి తీసుకోబ డింది. నిక్షయ్ మిత్రలుగా ఉండటానికి సిద్ధంగా ఉన్న హాజరైన వారికి ఆన్–స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా అందించబడుతుంది. పిఎంటిబిఎంఏ కింద 3,62,700 కంటే ఎక్కువ మంది రోగులు సమ్మతి ఇచ్చారు మరియు 99,100 కంటే ఎక్కువ మంది కొత్త నిక్షయ్ మిత్రలు నమోదు చేయబడ్డారు.

నిక్షయ్ పోషణ్ యోజన (ఎన్‌పివై) కింద ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా టిబి రోగులకు ద్రవ్య సహాయం అందించబడుతుంది. ఇందుకోసం పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతా వివరాలను సేకరించి ఖాతాల కు ఆధార్ సీడింగ్ చేస్తున్నారు. ఇలా 69,300 మంది లబ్ధిదారుల వివరాలను సేకరించారు.

సికిల్ సెల్ డిసీజ్: గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎస్‌సిడి కోసం పాయింట్ ఆఫ్ కేర్ (పిఓసి) పరీక్షల ద్వారా లేదా సాల్యుబిలిటీ ద్వారా సికిల్ సెల్ డిసీజ్ (ఎస్‌సిడి)ని గుర్తించడం కోసం అర్హులైన జనాభా (40 సంవత్సరాల వరకు) స్క్రీనింగ్ జరుగుతోంది. పాజిటివ్‌గా వచ్

జనవరి 23న భోపాల్‌లో రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రుల సదస్సును ప్రారంభించనున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ, జనవరి 20:2024 జనవరి 23న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో రాష్ట్ర మైనింగ్ మంత్రుల 2వ సమావేశం జరగనుంది. కేంద్ర గనులు, బొగ్గు మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ హాజరుకానున్నారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో మైనింగ్ పరిశ్రమ ఎప్పుడూ కీలక పాత్ర పోషిస్తోంది. గనుల మంత్రిత్వ శాఖ ''ఆత్మనిర్భర్ భారత్'' లక్ష్యాన్ని నెరవేర్చడానికి దేశంలో అన్వేషణను పెంచడం మరియు స్థిరమైన మైనింగ్ పద్ధతులను అనుసరించడంపై దృష్టి సారిస్తోంది. ఈ ఖనిజాలలో భారత దేశాన్ని స్వావలంబనగా మార్చడానికి 'క్రిటికల్ అండ్ స్ట్రాటజిక్ మినరల్స్' అన్వేషణపై కూడా దృష్టి కేంద్రీకరించబడింది. ఇందులో భాగంగా రాష్ట్ర మైనింగ్ మంత్రుల ఈ 2వ సమావేశం మైనింగ్ రంగంలో చేసిన సంస్కరణలను అమలు చేయడానికి మైనింగ్ రంగానికి సంబంధించిన సమస్యలను చర్చించడానికి మరియు అమలు చేయడానికి అవకాశాలను అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధాన సంస్కరణల ప్రభావాన్ని పెంచడం మరియు వ్యూహాలను అభివృద్ధి చేయడం ఈ సదస్సు ముఖ్య లక్ష్యం. రాబోయే దశాబ్దాలలో ఖనిజాల కోసం ప్రపంచ డిమాండ్‌ను తీర్చడంలో దేశంలో ఖనిజ అన్వేషణ కీలక పాత్రను పరిగణనలోకి తీసుకుని గనుల మంత్రిత్వ శాఖ మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మరియు సాధించడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర మైనింగ్ మంత్రుల సదస్సును నిర్వహిస్తోంది.

అన్వేషణ, పర్యావరణ సుస్థిరత, మినరల్ ప్రాసెసింగ్, సాంకేతికత స్వీకరణ మరియు విధాన సంస్కరణలతో సహా మైనింగ్‌లోని వివిధ అంశాలపై సహకారానికి ఈ సదస్సు వేదికగా ఉపయోగపడుతుంది. మైనింగ్ పరిశ్రమలోని సవాళ్లను ఎదుర్కొనేందుకు భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో మరియు స్థిరమైన పరిష్కారాలను గుర్తించడంలో కీలకంగా ఉండే పీర్ లెర్నింగ్ మరియు అనుభవ భాగస్వామ్యానికి వేదికను అందించడంతోపాటు వివిధ రాష్ట్రాల విజయగాథలు అనుసరించేందుకు ఉత్తమ విధానాలను కూడా ఈ సదస్సు అందిస్తుంది.

ఈ సదస్సు సందర్భంగా మైనింగ్ రంగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన మూడు రాష్ట్రాలను సత్కరిస్తారు. మైనింగ్ టెనెమెంట్ సిస్టమ్ ఏఎస్‌పి మాడ్యూల్ మరియు స్టార్ రేటింగ్ సిస్టమ్ కోసం కొత్త టెంప్లేట్‌ను గుర్తిస్తారు. ఇందులో పాల్గొనే రాష్ట్ర మైనింగ్ మంత్రులు మైనింగ్ రంగాన్ని బలోపేతం చేసేందుకు తమ అభిప్రాయాలను పంచుకుంటారు.

జాతీయ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన మరియు వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణలో ప్రైవేట్ రంగాల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఎంఎండిఆర్ చట్టం, 1957లోని ఏడవ షెడ్యూల్‌లో పేర్కొన్న ఖనిజాల కోసం అన్వేషణ లైసెన్స్ మంజూరు కోసం కొత్త నిబంధన చేయబడింది.

కీలకమైన మరియు లోతైన ఖనిజాల అన్వేషణకు ఊతం ఇవ్వడానికి గనుల మంత్రిత్వ శాఖ నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలకు (ఎన్‌పిఈఏ) ఈ క్లిష్టమైన మరియు వ్యూహాత్మక ఖనిజాల కోసం నేరుగా అన్వేషణ ప్రాజెక్టులను మంజూరు చేయడానికి కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఇంకా, మంత్రిత్వ శాఖ ఈ ఎన్‌పిఈఏలను గతంలో అనుమతించని వారు అన్వేషించిన ఖనిజ బ్లాకుల వేలం కోసం వేలం వేయడానికి కూడా అనుమతించింది. కాన్ఫరెన్స్ సందర్భంగా కొత్త అన్వేషణ లైసెన్స్ నియమాలు ఆవిష్కరించబడతాయి.

ఈ సదస్సులో మొత్తం 87 జియోలాజికల్ నివేదికలను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయనున్నారు. అంతే కాకుండా 5 బొగ్గు బ్లాక్ ఎక్స్‌ప్లోరేషన్ నివేదికలను కూడా బొగ్గు మంత్రిత్వ శాఖకు అందజేయనున్నారు.

వచ్చే మూడేళ్లలోగా, ప్రతి పార్యాంశం స్టడీ మెటీరియల్‌ను భారతీయ భాషల్లో డిజిటల్‌గా అందించాలి

న్యూఢిల్లీ, జనవరి 20:విద్యార్థులు వారి మాతృభాషలోనే చదువుకునే అవకాశాన్ని కల్పించేందుకు భారత ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. పాఠశాల ఉన్నత విద్య కింద అన్ని కోర్సులకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో ఉన్న భారతీయ భాషల్లో డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. వచ్చే మూడేళ్లలో, అన్ని కోర్సులకు భారతీయ భాషల్లో స్టడీ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీఈఆర్‌టీ, ఎన్ఐఓఎస్, ఇగ్నో వంటి అన్ని పాఠశాల ఉన్నత విద్య నియంత్రణ సంస్థలు, ఐటీసీలు, సీయూలు, నిట్‌లు, ఐఎన్ఐ వంటి సంస్థల అధిపతులను ఆదేశిస్తూ కేంద్ర విద్యాశాఖ ఈ రోజు ఉత్తర్వు జారీ చేసింది. రాష్ట్ర పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లోనూ ఈ ఆదేశాన్ని అమలు చేయాలని యూజీసీ, ఏఐసీటీఈ, పాఠశాల విద్య విభాగాలకు సూచించింది.

విద్యాభ్యాసంలోని ప్రతి స్థాయిలో బహుభాషలను ప్రోత్సహించేందుకు, జాతీయ విద్య విధానం (ఎన్ఈపీ) సిఫార్సుల ఆధారంగా భారత ప్రభుత్వం ఈ ఆదేశం జారీ చేసింది. తద్వారా, విద్యార్థులు తమ మాతృభాషలో చదువుకునే అవకాశాన్ని, మెరుగైన ఫలితాలను పొందుతారు. సొంత భాషలో చదవడం వల్ల, భాషా అవరోధం లేకుండా వినూత్నంగా ఆలోచించే సహజ గుణం విద్యార్థులకు అలవడుతుంది. భారతదేశంలోని బహు భాషలు దేశ ఆస్తి ఉ బలం. దేశ సామాజిక- సాంస్కృతిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి సమర్థవంతంగా దీనిని ఉపయోగించాల్సిన అవసరం ఉందని ఎన్ఈపీ -2020 చెబుతోంది. పాఠ్యాంశాలను స్థానిక భాషల్లో సృష్టిస్తే, బహుభాషా ఆస్తి బలోపేతం అవుతుంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంతో ప్రారంభించిన 'వికసిత్ భారత్'కు మెరుగైన సహకారం అందిస్తుంది. ఇంజినీరింగ్, వైద్య విద్య, న్యాయ విద్య, యూజీ, పీజీ, నైపుణ్యాభివృద్ధి పుస్తకాలను ఏఐ ఆధారిత యాప్ 'అనువాదిని' ద్వారా భారత ప్రభుత్వం గత రెండేళ్లుగా అనువదిస్తోంది. ఈ పుస్తకాలు ఈకుంభ్ పోర్టల్‌లో అందుబాటులోఉన్నాయి. పాఠశాల విద్య విషయానికి వస్తే, 'దీక్ష'లో 30కి పైగా భారతీయ భాషల్లో స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంది. జేఈఈ, నీట్, సీయూఈటీ వంటి పోటీ పరీక్షలు 13 భారతీయ భాషల్లో జరుగుతున్నాయి.

ఐఐటీ హైదరాబాద్‌లో ఇన్వెంటివ్ రెండవ ఎడిషన్‌ను ప్రారంభించిన శ్రీ ప్రధాన్

న్యూఢిల్లీ, జనవరి 20:ప్రాచీన భారతదేశం ఆవిష్కరణలకు భూమిక అని, నేడు ఆధునిక భారతదేశం విశ్వమిత్రగా వ్యవహరిస్తోందని కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. అంతరాలను తగ్గించడానికి, కొత్త ఎత్తులకు చేరుకోవడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటోందని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్‌గా మారడానికి ఉద్దేశించిన భారతదేశం పరిశోధన, ఆవిష్కరణ, వ్యవస్థాపకతను దాని పరివర్తనకు కీలకమైన చోదక శక్తిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. ఈరోజు ఐఐటి హైదరాబాద్‌లో ఉన్నత విద్యా సంస్థల (హెచ్ఇఐ) రెండవ ఎడిషన్ ఏఎ ఇన్వెంటివ్, ఆర్ ఉ డి ఇన్నోవేషన్ ఫెయిర్ ప్రారంభోత్సవంలో మంత్రి తన ప్రధాన ప్రసంగం చేశారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో భారతదేశం 'ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో భారీ పరివర్తన'ని తీసుకుందని అన్నారు. భారతదేశ అభివృద్ధి నమూనాను ప్రపంచం ఇప్పుడు గుర్తించిందని అన్నారు. భవిష్యత్, స్థిరమైన అభివృద్ధిపై భారత్ దృష్టి పెట్టిందని చెప్పారు. మార్కెట్, సంక్షేమ ఆర్థిక వ్యవస్థ రెండింటి గతిశీలతను గుర్తించడంలోనే మన బలం ఉందని, ఈ ప్రయోజనం కోసం, విధాన రూపకల్పన అనేది 'తయారీ రంగం' వ్యూహాలను, దృష్టిని కేంద్రీకరించే ప్రాంతాలకు మార్చామని శ్రీ ధర్మేంద్ర ప్రధాన తెలిపారు. ప్రస్తుతం ఉన్న 17 శాతంతో పోలిస్తే దేశ జిడిపికి కనీసం 25 శాతం వరకు దోహదపడేలా భారత్ ను ఒక తయారీ కేంద్రంగా మార్చడమే లక్ష్యమని అన్నారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఇన్వెస్ట్ ఇన్ ఇండియా', పిఎల్ఐ స్కీమ్, ఎఫ్‌డిఐ లిబరలైజేషన్ వంటి ముఖ్యమైన విధాన మార్పుల ద్వారా తయారీ రంగాన్ని పెంపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

ఈ కార్యక్రమాలు భారతదేశం భవిష్యత్తులో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడంలో ఉత్ప్రేరకంగా పనిచేస్తాయి. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉండాలనే లక్ష్యాన్ని సాధించగలవు. వికసిత భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునేందుకు భారత తరుణాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి యువ ఆవిష్కర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో భారతదేశ వృద్ధి సాధించే దిశగా సాగించే ప్రయాణంలో ఇన్నోవేషన్ నిర్ణయాత్మకమని శ్రీ ప్రధాన్ అన్నారు. మన స్టార్టప్‌లు, మానవ శక్తి ఈ మొత్తం పరిణామాల దశ, దిశనే మారుస్తున్నాయి. ఐఐటీయన్ల సుసంపన్నమైన సహకారాన్ని ప్రశంసిస్తూ అమెరికన్ కాంగ్రెస్ ఇటీవల ఆమోదించిన తీర్మానం 'బ్రాండ్ ఇండియా'కి ప్రశంసనీయమైన ఉదాహరణ అని శ్రీ ప్రధాన్ తెలిపారు.

ఈ రోజు డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డొమైన్ లో 46 శాతం గ్లోబల్ డిజిటల్ లావాదేవీలు భారతదేశంలోనే జరుగుతున్నాయని, తద్వారా భారతదేశం ఇన్నోవేషన్‌కు ఇంక్యుబేటర్‌గా మారిందని ఆయన పేర్కొన్నారు. 9 సంవత్సరాలలో 1.2 లక్షల కంటే ఎక్కువ సంఖ్యలో 300 రెట్లు పెరగడంతో స్టార్ట్-అప్ సంస్కృతి సుస్థిరత సాధించింది. వందకు పైగా యునికార్న్‌ల ఉనికిని కలిగి ఉండటం కీలకమైన అంశమని, భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థగా మార్చిందని అన్నారు. పర్యవసానంగా, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం గ్లోబల్ ర్యాంకింగ్ 2015లో 81వ ర్యాంక్ నుండి 132 ఆర్థిక వ్యవస్థలలో ప్రపంచవ్యాప్తంగా 40వ ర్యాంక్‌కు చేరుకుంది. తన ప్రసంగంలో డీప్ టెక్ స్టార్ట్-అప్‌లు, డాక్టోన్ సెక్టార్ ఎకోసిస్టమ్ వంటి క్రిటికల్ డెఫెన్స్‌పై ప్రభుత్వ దృష్టిని కూడా ప్రధానంగా ప్రస్తావించారు కేంద్ర మంత్రి శ్రీ ప్రధాన్. సాంకేతికత, రోబోటిక్స్. గ్రీన్‌హైడ్రోజన్ మిషన్, ఇండియన్ సెమీ-కండక్టర్ మిషన్ వంటి కార్యక్రమాలు పిఎల్ఐ పథకాలతో కలిపి పెట్టుబడిదారుల నుండి ఆసక్తిని రేకెత్తించాయి.

మన యువత 'జై విజ్ఞాన్, జై అనుసంధాన్' నినాదంతో ముందుకు సాగి భారతదేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ లీడర్‌గా నిలబెడతారనే నమ్మకం తనకు ఉందని శ్రీ ప్రధాన్ ఉద్ఘాటించారు.

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 (ఎన్ఈపి-2020), ఇన్నోవేషన్‌ల మధ్య సంబంధానికి సంబంధించి, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, తార్కిక నిర్ణయం తీసుకోవడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం వంటి వాటిపై దృష్టి సారించే పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో ఎన్ఈపి-2020 సాధనంగా ఉందని శ్రీ ప్రధాన్ అన్నారు. ఇది బహుళ-క్రమశిక్షణ, ఇంటర్-డిసిప్లినరీ విద్యను ప్రోత్సహించింది. ఎన్ఈపి-2020 ఆర్కిటెక్చర్ హ్యాకథాన్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్, ఇన్నోవేషన్ డిజైన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఐడి ఈ) బూట్‌క్యాంప్‌లు, ప్రైమ్ మినిస్టర్ రీసెర్చ్ ఫెలోషిప్ (పీఎంఆర్ఎఫ్), కొత్త పాఠ్యపుస్తకాల అభివృద్ధి, రీసెర్చ్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్లు, డెవలప్‌మెంట్ పోర్టల్‌ల ఏర్పాటు ద్వారా విద్యార్థుల బృందాలలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ సందర్భంగా శ్రీ ప్రధాన్ ఎగ్జిబిషన్ ప్రాంతాన్ని ప్రారంభించారు. వినూత్న సాధనాలు, సాంకేతికతలను ప్రదర్శించే స్టాల్స్‌ను సమగ్రంగా సందర్శించారు. వాటాదారులతో కూడా ఆయన సంభాషించారు. ఎగ్జిబిషన్ పరిశ్రమ, విద్యాసంస్థల మధ్య సంబంధాలను పెంపొందించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది, సమాజం, పరిశ్రమ, విద్యాసంస్థలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి, ప్రయోజనం చేకూర్చేందుకు వాగ్దానం చేసే సంభావ్య సహకారాలకు మార్గం సుగమం చేస్తుంది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యా మంత్రిత్వ శాఖలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ మూర్తి, ఐఐటీ-హెచ్, ఐఐటీ-రూర్కీ బిఓజి డా. బీవీఆర్ మోహన్ రెడ్డి, ఐఐటీ-హెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి, ఇన్వెస్ట్ ఇండియా ఎండీ, సీఈఓ నివృత్తి రాయ్, ఐఐటీ-హెచ్ ఇన్నోవేషన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్. సూర్య కుమార్, హెచ్ఈఐల డైరెక్టర్లు, ఫ్యాకల్టీ సభ్యులు, ప్రముఖ విద్యాసంస్థల అధిపతులు, పరిశ్రమల ప్రముఖులు, చైర్మన్‌లు ఈ వేడుకకు హాజరయ్యారు.

ది ఇన్వెంటివ్ 2024 పరిశోధన, అభివృద్ధి ఇన్నోవేషన్ ఫెయిర్ వినూత్న ప్రాజెక్ట్‌ల విభిన్న శ్రేణిని ప్రదర్శిస్తుంది, ఇది 53 ప్రముఖ ఇన్స్టిట్యూట్‌ల నుండి మొత్తం 120 సంచలనాత్మక కార్యక్రమాలను ప్రదర్శిస్తుంది. ఈ ఈవెంట్ ఐదు కీలకమైన డొమైన్‌లను లక్ష్యంగా చేసుకుంది, వీటిలో సరసమైన హెల్త్‌కేర్, అగ్రికల్చర్ ఉ ఫుడ్ ప్రాసెసింగ్, క్లైమేట్ చేంజ్, ఇ-మొబిలిటీ, క్లీన్ ఎనర్జీ, డిఫెన్స్ అండ్ స్పేస్, ఇండస్ట్రీ 4.0తో సహా స్థిరమైన సాంకేతికతలు ఉన్నాయి. అదనంగా, ఈ 2-రోజుల ఈవెంట్ ఆయా రంగాల్లో ఒక్కొక్కటి ఐదు ప్యానెల్ చర్చలు నిర్వహిస్తారు. ఇది లోతైన అంతర్దృష్టులను పెంపొందించడం, జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడం, పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, ఆవిష్కర్తల మధ్య సహకార సంభాషణలను ప్రేరేపిస్తోంది.

మహాబలిపురంలో జనవరి 23-24 తేదీల్లో జరగనున్న 'ఆలిండియా సెక్రటరీస్ కాన్ఫరెన్స్ ఆన్ వాటర్ విజన్ ఏ 2047- వే ఎహెడ్'

న్యూఢిల్లీ, జనవరి 20:నీటి భద్రతలో ముఖ్యమైన పురోగతిలో భాగంగా, జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ వాటర్ మిషన్ ''నీటి విజన్ ఏ 2047 -వే ఎహెడ్''పై అఖిల భారత కార్యదర్శుల సదస్సును నిర్వహించనుంది. 2024 జనవరి 23, 24 తేదీల్లో మహాబలిపురం, చెన్నై (తమిళనాడు)లో జరగనున్న ఈ సదస్సు, "1వ అఖిల భారత వార్షిక రాష్ట్ర మంత్రుల సదస్సులో కేంద్రం, రాష్ట్రాలు సూచించిన 22 సిఫార్సులపై తీసుకున్న చర్యలను రూపొందించడం, ఉత్తమ విధానాలను పంచుకోవడం, నీటిపై సమీక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. " మొదటి సదస్సు 2023 జనవరి 5 మరియు 6 తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగింది.

నీరు ఒక అమూల్యమైన ఆస్తి, పర్యావరణ వ్యవస్థలు, సంఘాలు, ఆర్థిక వ్యవస్థలకు జీవనాధారంగా ఉపయోగపడుతుంది. కీలకమైన వనరుగా దాని పాత్ర వ్యవసాయం, పరిశ్రమలు, ఇంధన ఉత్పత్తిని కలిగి ఉన్న ప్రాథమిక జీవనోపాధికి మించి విస్తరించింది. నీటిని ఒక ముఖ్యమైన ఆస్తిగా స్వీకరించడం, నీటి భద్రతను నిర్ధారించాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ, భోపాల్‌లో జరిగిన నీటిపై అఖిల భారత వార్షిక రాష్ట్ర మంత్రుల ప్రారంభ సమావేశం, ఈ అనివార్యమైన వనరుకు సుస్థిర నిర్వహణ, సమాన ప్రాప్తి దృష్టిలో పెట్టుకుని కోర్సును రూపొందించింది. రాష్ట్రాలు, వాటాదారుల మంత్రిత్వ శాఖలతో భాగస్వామ్యాన్ని వెతకడం, బలోపేతం చేయడం, నీటి సంబంధిత సమస్యలపై సమగ్ర, అంతర్ క్రమశిక్షణా విధానం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అలాగే సమగ్ర పద్ధతిలో నీటిని ఒక విలువైన వనరుగా నిర్వహించడం కోసం భాగస్వామ్య దృష్టిని సాధించడం వర్క్‌షాప్ ప్రాథమిక లక్ష్యం. నీటి రంగంలో సవాళ్ళను ఎదుర్కోనే దిశగా ఈ సదస్సు కీలకమైంది.

భోపాల్‌లో జరిగిన సదస్సుకు కొనసాగింపుగా, ఈ సమావేశం మునుపటి చర్చల నుండి ప్రతిపాదించిన 22 సిఫార్సులు గీటురాయిగా ఉంటాయి. సమావేశంలో షెడ్యూల్ చేసిన సెషన్‌లు ఈ సిఫార్సుల నుండి వెలువడే ఐదు కీలకమైన ఇతివృత్తాల చుట్టూ తిరుగుతాయి, అవి. నీటి పాలన, నీటి నాణ్యత, వాతావరణ స్థితిస్థాపకత, నది ఆరోగ్యం, నీటి వినియోగ సామర్థ్యం, నీటి నిల్వ, జన్ భాగస్వామ్యం. కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్, తమిళనాడు జలవనరుల శాఖ మంత్రి శ్రీ దురై మురుగన్ రెండు రోజుల చర్చలకు హాజరుకానున్నారు. జలశక్తి మంత్రిత్వ శాఖ ద్వారా "నీటి సురక్షిత భవిష్యత్తు కోసం" అనే చలనచిత్రం, "జల్ శక్తి అభియాన్: క్యాచ్ ది రైన్ ? ఎ జర్నీ పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించనున్నారు.

నీటి రంగంలో నిమగ్నమైన వివిధ వాటాదారుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి ఈ సమావేశం కీలక వేదికగా పనిచేస్తుంది. పాల్గొనేవారిలో కేంద్ర భాగస్వామి మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీఓలు), ద్వైపాక్షిక భాగస్వాములు, ఇతర సంబంధిత వాటాదారుల ప్రతినిధులు ఉంటారు. ఈ సహకార వేదిక అంతర్దృష్టులను పంచుకోవడానికి, ఆలోచనలను ఇచ్చిపుచ్చుకోవడానికి, నీటి భద్రత కోసం జాతీయ దృష్టిని మరింత సుసంపన్నం చేయడానికి ఉపయోగపడుతుంది.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, అదనపు ముఖ్య కార్యదర్శులు/ జలవనరుల ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాలకు చెందిన పీహెచ్ఈడీ ఉ నీటిపారుదల శాఖలు, రాష్ట్రాల సీనియర్ కార్యదర్శులు, ద్వైపాక్షిక భాగస్వాములు/బహుపాక్షిక సంస్థలు/ ఎన్జీవోల ప్రతినిధులు తదితరులు పాల్గొంటారు.

రైతులను ముంచిన నకిలీ విత్తనాలు.. కంపెనీ ప్రతినిధుల నిర్బంధం

నెల్లూరు, జనవరి 20:నాణ్యమైన విత్తనాలు,మంచి దిగుబడి వస్తుందంటూ నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టడంతో నిట్ట నిలువునా మునిగిపోయారు. దీనితో కోటి రూపాయల పైగా నష్టపోయామంటూ శుక్రవారం రైతులు ఆందోళన చేసి, కంపెనీ ప్రతినిధుల ను నిర్బంధించారు. ఈ సంఘటన మండలం లోని చెర్లో పల్లి లో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. రైతుల కథనం మేరకు గ్రామానికి చెందిన 10 మంది కౌలు రైతులు నెల్లూరు లోని కావేరి సీడ్స్ వద్ద శ్రీ శివనంది ట్రేడర్స్ కి చెందిన బిపిటి వరి విత్తనాలను కొనుగోలు చేశారు.

అప్పట్లో కంపెనీ వారు బీపీటీ బదులు నెల్లూరు మసూర ఇచ్చినట్లుగా వారు తెలిపారు. బస్తా ఒకటి 1450 రూపాయలు లెక్కన కొనుగోలు చేశామన్నారు. వీటిని 250 ఎకరాలలో వీటిని సాగు చేస్తున్నారు. ఇప్పటికీ 25 వేలు అప్పులు చేసి మరీ ఖర్చు పెట్టారు. 70 రోజులకి రావాల్సిన వెన్ను 50 రోజులకే రావటం తో ఆవి నకిలీ గా గుర్తించారు. దీనితో దిగుబడి తగ్గి నష్టపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేరారు.

గ్రామానికి చెందిన మల్లూరు నరసయ్య 30 ఎకరాలు పొన్నూరు అశోక్ 20 ఎకరాలు శేషయ్య 25 ఎకరాలు భూతాటి మల్లికార్జున 10 ఎకరాలు హరిబాబు 10 ఎకరాలు మిగతా రైతులతో పాటు గా 250 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. తాము ఎకరానికి 40వేలు పైగా నష్టపోయామని మొత్తం మీద కోటి రూపాయలు వరకు నష్టం సంభవించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని లేనిచో ఆత్మహత్యలే శరణ్యమని వారు హెచ్చరించారు. కంపెనీ ప్రతినిధులను నిర్బంధించి వారితో వాగ్వాదానికి దిగారు. తమకు న్యాయం జరగకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అందుకు కంపెనీ ప్రతినిధులు స్పందించి రైతులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

దుర్గమ్మ హుండీలు లెక్కింపు - కానుకల రూపంలో రూ. నాలుగు కోట్ల ఆదాయం

అమరావతి, జనవరి 20:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే అత్యంత ప్రాచుర్యం పొందిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలోని కనకదుర్గమ్మ వారికి భక్తులు, పెద్ద ఎత్తున విరాళాలను బహుమతులను నగదు వెండి బంగారం సమర్పించుకుంటున్నారు. వీటితోపాటు విదేశీ డాలర్లను కూడా అమ్మవారికి కానుకల రూపంలో భక్తులు చెల్లించుకున్నారు. ఈనెల మూడవ తేదీ నుండి జరిగిన భవానీ దీక్షల విరమణ రోజు నుండి 11 రోజులపాటు ఉన్న అమ్మవారి హుండీలను ఆలయ అధికారులు లెక్కించారు.

ఇంద్రకీలాద్రిపై ఉన్న మహా మండపం ఆరవ అంతస్తులో శుక్రవారం నిర్వహించిన ఆలయ హుండీ లెక్కింపులో నగదు రూ. 1,38,15,854/- లు,కానుకల రూపములో బంగారం78 గ్రాములు, వెండి 8 కేజీల 425 గ్రాములు భక్తులు అమ్మవారికి సమర్పించుకున్నారు.

గురువారం లెక్కింపులో నగదు రూ. 2,70,48,680/- లు,కానుకల రూపములో బంగారం 280 గ్రాములు, వెండి 18 కేజీల ను అమ్మవారికి భక్తులు సమర్పించుకున్నారు.

మొత్తం వెరసి (11 రోజులకు) నగదు రూ. 4,08,64,534/- లు,కానుకల రూపములో బంగారం 358 గ్రాములు, వెండి 26 కేజీల 425 గ్రాములు అమ్మవారికి కానుకల రూపంలో వచ్చాయి. విదేశీ కరెన్సీలో యు ఏ ఈ 248 డాలర్లు, ఓమన్ 16 రియాన్ లు, కతారు 109 రియాల్స్, ఆస్ట్రేలియా 75 డాలర్లు, సింగపూర్ 2 డాలర్లు, యూ ఏ ఈ 40 దిర్హమ్స్, కువైట్ -11.25 దినార్లు, థాయిలాండ్ 140 బట్స్ ను భక్తులు అమ్మవారికి కానుకల రూపంలో సమర్పించుకున్నారు.

హుండీ లెక్కింపు ను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు, పాలకమండలి సభ్యులు, సహాయ కార్యనిర్వాహణాధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్ పీ ఎఫ్, ఎ-టౌన్ పోలీసు సిబ్బంది, భవానీ సేవా దారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి.

-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి, జనవరి 20: (నేటినిజం ప్రతినిధి):ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా 18 - 19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.

పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా అంశాలపై దిశానిర్దేశం చేశారు. వీ.సీ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై సూచనలు చేశారు. ఈ నెల 20 , 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములయ్యేలా చూడాలన్నారు.

ప్రభుత్వ భూములు, నీటి వనరులను పరిరక్షించాలి

-అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి.

-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ.

సంగారెడ్డి, జనవరి19(నేటి నిజం ప్రతినిధి)ప్రభుత్వ భూములు, నీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ అన్నారు.

శుక్రవారం మంత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అ

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరంను పరిశీలన, ఓటరు జాబితాలో డబల్ ఓట్లను ఓటరు జాబితాలో పేర్లు తొలగించాలి -జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, జనవరి 20:(నేటినిజం ప్రతినిధి):మెదక్ పట్టణం లోని జిల్లా అటవీ శాఖ కార్యలయం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 136,138, కుల్చారం మండలం, అప్పజిపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 55 లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ను శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో బి.ఎల్.ఓ. ల వద్ద ఓటరు జాబితా, అవసరం మేర ఫారం-6,7,8 అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య ఎంత, కొత్తగా ఓటరు నమోదుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, పేరు మార్పు చేర్పుల పై మార్పులు కోరుతూ ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారా అనే వివరాలు బి.ఎల్. ఒ లను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం గురించి గ్రామాలలో చాటింపు వేసి ప్రచారం చేయాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు.

ఫారం 7 జనరేషన్ ఎలా చేస్తునారని ,బి.యల్.ఓ యాప్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదుకు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు వస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. ఫోటో, డబల్ ఎంట్రి మరియు ఇతర పొరపాట్లు లేకుండా సరిచేయాలని తెలిపారు. ఆదివారం కూడా ప్రత్యేక శిబిరాలు అన్ని పోలింగ్ బూతులలో కొనసాగుతాయని, ఓటర్లు ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది పరిశీలించుకోవాలన్నారు. లేనివారు వెంటనే ఫారం-6 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సం. నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంలో అవగాహన కలిగించాల ఓన్నారు. ప్రత్యేక శిబిరాల అనంతరం బూతు స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ఇంటింటా సర్వే చేపట్టి అర్హత గల ఏ ఒక్క ఓటరు మిగిలిపోకుండా ఓటరుగా నమోదయ్యేలా చూడాలన్నారు.ఓటర్ టర్న్ అవుట్ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఓటరు జాబితాలలోని డబుల్ ఎంట్రిలను గుర్తించి రిమార్క్ లతో కూడిన చెక్ లిస్ట్ జాబితాను బి ఎల్ ఓ లకు ఇచ్చి ఇంటింటి సర్వే ద్వారా పరిశీలించి నివేదికను రూపొందించి అందజేయాల్సిందిగా సూచించారు. ఒకే కుటుంబం లోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు కలిగివుండేలా ఓటర్ నమోదు చేయాలనీ పేర్కొన్నారు . మృతి చెందిన వారి మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుండి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.

వివిధ కారణాల వల్ల ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మారినట్లైతే, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలియజేయాలని, తద్వారా వారు పోలింగ్ సమయంలో గందరగోళానికి గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోగల్గుతారని కలెక్టర్ అన్నారు. జనవరి 20,21 తేదీలో శని,అది వారాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటరు గా నమోదు కావడానికి ఇదే చివరి అవకాశం కావున, జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం మెదక్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు ,తహసీదార్లు శ్రీనివాస్, చంద్ర శేఖర్ , ఎంపిడిఓ గణేష్ రెడ్డి, బి ఎల్ ఓ సూపర్ వైజర్లు , బి ఎల్ ఓ లు , పాల్గొన్నారు.

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ జకా అష్రఫ్ రాజీనామా

న్యూ ఢిల్లీ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); వరల్డ్ కప్ తర్వాత పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. వీదేశీ కోచ్‌లను తొలగిండచడం, సెలెక్టన్ కమిటీ సభ్యుల ఎంపికపై వివాదం మరువక ముందే.. మరో షాకింగ్ న్యూస్.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ జకా అష్రఫ్‌రాజీనామా చేశాడు. పదవి చేపట్టి ఏడాది కాకముందే పీసీబీ మేనేజ్‌మెంట్ కమిటీ నుంచి అష్రఫ్ వైదొలిగాడు.

పాక్ జట్టు వరుస వైఫల్యాల నేపథ్యంలో అతడు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. అయితే.. బోర్డుఅధ్యక్షుడిగా అష్రఫ్ పనితీరుపై కొందరు అసంతృప్తిగా ఉన్నారని సమాచారం. 'పాక్ క్రికెట్‌ను వృద్ధిలోకి తెద్దామనుకున్నా. కానీ, ఆ విధంగా పని చేయడం నాకు సాధ్యం కాలేదు. నా స్థానంలో ఎవరిని నామినేట్ చేయాలనేది ప్రధాన మంత్రి అన్వర్ ఉల్ హక్ కకార్ నిర్ణయం తీసుకుంటారు' అని అష్రఫ్ తెలిపాడు.

ముందు వంద రోజులలో హామీలు అమలు చేయండి..రేవంత్‌కు కేటీఆర్ హితవు

హైదరాబాద్, జనవరి 20:100 మీటర్ల లోపల బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టే సంగతి తర్వాత చూద్దామని.. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలపై దృష్టిపెట్టాలని బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కెటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అహంకారంతో మాట్లాడిన రేవంత్ వంటి నేతలను తమ పార్టీ ప్రస్థానంలో చాలామందిని చూసిందని చురకలంటించారు.

తెలంగాణ భవన్ లో నేడు నికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడుతావ్' అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చినందుకా అని నిగ్గదీసి అడిగారాయన.

దీంతోపాటు కరెంట్ బిల్లులపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ జనవరి నెల కరెంటు బిల్లులు ప్రజలు ఎవరూ కట్టవద్దని పిలుపునిచ్చారు. కరెంటు బిల్లుల గురించి అడిగితే అధికారులకు సీఎం గతంలో చేసిన మాటలను చూపించాలని కేటీఆర్ సూచించారు. సోనియా గాంధీ బిల్లు కడతారని రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారని ఆయన వివరించారు. కరెంటు బిల్లు ప్రతులను సోనియా ఇంటికి పంపించాలని ప్రజలను కోరారు. హైదరాబాద్‌లోని ప్రతి ఒక్క మీటర్‌కి గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్, బీజేపీలు పార్లమెంట్ ఎన్నికల తర్వతతా కలిసిపోతాయి .. రేవంత్ కాంగ్రెస్ ఎక్ నాథ్ షిండేగా మారతారు.. రేవంత్ రక్తం అంతా బీజేపీదే?ఇక్కడ చోటా మోడీగా రేవంత్ రెడ్డి మారారు.. గతంలో అదాని గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈరోజు ఆదాని కోసం వెంటపడుతున్నారు. స్విట్జర్లాండ్ లో రేవంత్ రెడ్డి అదానితో అలయ్ బలయ్ చేసుకున్నారు.. అదాని రేవంత్ రెడ్డి ఒప్పందాల అసలు, లొగుట్టు బయటపెట్టాలి ..రాహుల్ గాంధీ ఏమో అదాని గురించి వ్యతిరేకంగా మాట్లాడితే? ఈరోజు రేవంత్ రెడ్డి ఆదాని కోసం అర్రులు చాస్తున్నారు అంటూ ఫైర్ అయ్యారు కెటిఆర్ ..

డబుల్ ఇంజన్ అంటే అదానీ, ప్రధాని అన్న రేవంత్ ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్ గా మారిండు.. మహాలక్ష్మి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళకు 2500 వెంటనే ఇవ్వాలి.. ? ఇచ్చిన హామీలను తప్పించుకోవడానికి కాంగ్రెస్ చూస్తే వదిలిపెట్టే పరిస్థితి లేదు.. బీజేపీతో బీఆర్ఎస్ కు ఏరోజు పొత్తు లేదు.. భవిష్యత్తులోనూ ఉండదు.. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి సికింద్రాబాద్ కు గత 5 ఏండ్లలో ఏం చేసిండో చెప్పాలి.. కేసీఆర్ ప్రపంచంలోనే అతిపెద్ది లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కడితే, కిషన్ రెడ్డి సీతాఫల్ మండి రైల్వే స్టేషన్ లో లిఫ్ట్ లను జాతికి అకింతం చేశారు.. ఇదే అయన చేసిన అతిపెద్ద పని.. బీఆర్ఎస్ కేసీఆర్ అధ్వర్యంలో 36 ఫ్లైఒర్లు కడితే, ఉప్పల్, అంబర్ పేట ఫ్లై ఒవర్లు సంవత్సరాలైనా కట్టలేక చేతులెత్తే శారు అని మాజీ మంత్రి ఏకిపారేశారు.

ప్రతిఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు ..

శాసనసభ ఎన్నికల్లో గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకునికి పార్టీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు.. హైదరాబాద్ నగరంలో గులాబీ జెండాకు ఎదురులేదని బలమైన సందేశం ఇచ్చిన పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు.. కేసీఆర్ గారి నాయకత్వానికి అపూర్వమైన మద్దతు ఇచ్చిన హైదరాబాద్ నగర ప్రజలకు ధన్యవాదాలు. ? రాష్ట్రంలో బీజేపిని అడ్డుకున్నది ముమ్మాటికి బీఆర్ఎస్ పార్టీనే? బీఆర్ఎస్ పార్టీ వల్లనే బీజేపీ సీనియర్ నాయకులు హైదరాబాద్ పలు నియోజకవర్గాల్లో పోటీకి వెనుకంజ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేవలం ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని గుర్తుంచుకోవాలి.. ఓడినా గెలిచినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజాపక్షమే..అంటూ చెప్పుకొచ్చారు..

50 రోజుల పాలనలో రైతులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు

కేవలం 50 రోజుల కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకొని అనేకమంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చింది.. రైతుల కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. రైతన్నలకు రైతుబంధు అందడం లేదు? మహిళలకు వాగ్దానం చేసిన 2500 రావడం లేదు? ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది కాంగ్రెస్.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు 420 హామీలు అని ప్రజలు గుర్తుంచుకోవాలి.. వివిధ డిక్లరేషన్ల పేరుతో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేసేదాకా వెంటాడుతాం అంటూ చెప్పారు కెటిఆర్..

ఈ సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు, దానం నాగేందర్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, నికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

ఖమ్మం వేదికగా నూతన పీఎంజే జ్యువెల్స్ స్టోర్ ప్రారంభం

- స్టోర్‌ను ప్రారంభించిన డిప్యూటీసీఎం సతీమణి మల్లు నందిని,కేఎంసీ మేయర్ పి.నీరజ

ఖమ్మం, జనవరి 20:(నేటినిజం ప్రతినిధి): దక్షిణ భారత్‌లో ప్రఖ్యాతిగాంచిన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ పీఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో ఖమ్మంలో నూతన స్టోర్‌ను ఆవిష్కరించింది. శనివారం జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని హాజరుకాగా, గౌరవ అతిథిగా కేఎంసీ మేయర్ పి.నీరజ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీఎంజే జ్యువెల్స్ బిజినెస్ హెడ్ శ్రీ రామ్ రెడ్డితో పాటు ఖమ్మం పీఎంజే జ్యువెల్స్ స్టోర్ హెడ్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని.. పీఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో మొదటి ఆరు రోజుల్లో ఆభరణాలను కొనుగోలు చేసే కస్టమర్‌లకు లక్కీ బహుమతిగా గోల్డ్ కాయిన్‌ను ప్రత్యేక ఆఫర్‌గా అందిస్తున్నారు. ఈ స్టోర్ వేదికగా నేటి నుండి ప్రత్యేక వివాహ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభిస్తున్నారు. 20 జనవరి నుండి 25 జనవరి వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో విభిన్నమైన, వినూత్నమైన డిజైన్‌లు అందుబాటులో ఉంటాయి. ఖమ్మంలోని కొత్త పీఎంజే జ్యువెల్స్ స్టోర్ అసాధారణమైన నైపుణ్యంతో పాటు అత్యద్భుతమైన డిజైన్‌లను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఖమ్మంలోని కస్టమర్ల విభిన్న అభిరుచులకు అనుగుణంగా అందమైన డిజైన్ చేయబడిన నెక్లెస్‌లు, చెవిపోగులు, ఉంగరాలు తదితర అన్నిరకాల ఆభరణాలు స్టోర్‌లో కొలువుదీరాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని మాట్లాడుతూ...ఖమ్మంలో పీఎంజే జ్యువెల్స్ కొత్త స్టోర్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉంది. బ్రాండ్ స్థిరంమైన ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఖమ్మం ప్రజలు ఇక్కడ అందిస్తున్న అద్భుతమైన హస్తకళ, కలకాలం నిలిచిపోయే డిజైన్‌లను అభినందిస్తారని, ఆస్వాదిస్తారని విశ్వసిస్తున్నాని తెలిపారు. కొత్త స్టోర్ విశేషాలు, ప్రత్యేక ఆఫర్ గురించి పీఎంజే జ్యువెల్స్ బిజినెస్ హెడ్ రామ్ రెడ్డి పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పీఎంజే జ్యువెల్స్‌ని ఖమ్మంకు తీసుకురావడం మాకు చాలా గౌరవంగా ఉంది. మేము ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ఆహ్వానాన్ని అందజేయాలనుకుంటున్నాము. మా బ్రాండ్‌ను ప్రతిబింబించే సౌందర్యం, హస్తకళను అనుభవించడానికి విచ్చేయాలని తెలిపారు. మా కృతజ్ఞతకు చిహ్నంగా, ఆరు రోజుల వివాహ ఆభరణాల ప్రదర్శనలో మా విలువైన కస్టమర్‌లకు కాంప్లిమెంటరీ బంగారు నాణేలను అందిస్తున్నామని వివరించారు. పీఎంజే జ్యువెల్స్ ఖమ్మం స్టోర్ హెడ్ రాజశేఖర్ మాట్లాడుతూ...పీఎంజే జ్యువెల్స్ అసాధారణమైన నాణ్యత, విలువైన సేవలను అందించడంలో ఖ్యాతిని పొందింది. ఖమ్మంలోని కొత్త స్టోర్ పీఎంజే బ్రాండ్ వృద్ధితో పాటు వినియోగదారులకు మరపురాని షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని అన్నారు. ఖమ్మం ప్రజలకు మేలైన అత్యుత్తమ ఆభరణాలను అందించడానికి మేము కృషి చేస్తున్నామన్నారు. సౌందర్యవంతంగా డిజైన్ చేయబడిన వివాహ ఆభరణాల్లో సొగసైన, ఆధునిక అభిరుచులకు అద్దం పట్టేవి ఆభరణ ప్రియులకు ఆకట్టుకుంటాయి. కొత్త స్టోర్‌లో 6-రోజుల వివాహ ఆభరణాల ప్రదర్శన ప్రతి ఒక్కరికీ అరుదైన డిజైన్లను అందిస్తాయి. ఖమ్మంలోని పీఎంజే జ్యువెల్స్ కొత్త స్టోర్ కేవలం షాపింగ్ గమ్యస్థానం మాత్రమే కాకుండా బ్రాండ్ గొప్ప వారసత్తవాన్ని కొనసాగించడంలో స్వచ్ఛత ప్రమాణాలను పాటిస్తుంది.

అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: అబద్ధాల పునాదులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. దావోస్‌లో ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా రేవంత్ మాట్లాడారని విమర్శించారు. కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి దుర్మార్గమైన మాటలు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేత మన్నె క్రిశాంక్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఐటీ ఎగుమతులను రూ.57 వేల కోట్ల నుంచి రూ.2 లక్షల కోట్లకు తీసుకెళ్లామన్నారు. ఐటీ రంగంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు.లోక్‌సభలో అదానీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. అదే అదానీతో రేవంత్ ఎంవోయూలు కుదుర్చుకున్నారని విమర్శించారు. అదానీతో ఢిల్లీలో కాంగ్రెస్ కుస్తీ.. తెలంగాణలో దోస్తీ అన్నట్లు ప్రస్తుం పరిస్థి ఉందని చెప్పారు. రేవంత్ తెలంగాణను అదానీకి తాకట్టు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ప్రధాని మోదీని కలిసిన తర్వాతే అదానీతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ తొత్తుగా పనిచేస్తున్న అదానీతో రేవంత్ దోస్తీ ఏందని ప్రశ్నించారు. రక్షణ రంగంలో అదానీకి అనుభవం లేదని రాహుల్ గాంధీ అన్నారని, తెలంగాణలో ఆయన డిఫెన్స్ పరిశ్రమలకు రేవంత్ అనుమతులు ఇస్తున్నారని చెప్పారు. దొంగలు దొంగలు దేశాలు పంచుకున్నట్లుగా అదానీ, రేవంత్ దోస్తీ ఉందని విమర్శించారు. అదానీ వ్యతిపాదనలను కేసీఆర్ తిరస్కరించారని గుర్తుచేశారు.గతంలో కేటీఆర్ హయాంలో చేసుకున్న ఒప్పందాలను కూడా ఇప్పుడు చేసుకున్నట్లు చెబుతున్నారని తెలిపారు. పెట్టుబడుల ప్రకటనల్లో కూడా రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. అబద్ధానికి, అహంకారానికి నిలువెత్తు రూపం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. లండన్ వెళ్లి తెలంగాణ సీఎం పదవి విలువ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

పరిగి పట్టణంలో ఈనెల 23న మెగా జాబ్ మేళా

పరిగి జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించించెందుకు గాను పరిగి పట్టణంలో ఈనెల 23 ఉదయం 10:00 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ 50 కంపెనీలలో 5 వేల మంది నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెం. 1 లో ఈనెల 23న మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, ఎంబీఏ, ఎంసీఏ, బి ఈ, బిటెక్ విద్యార్హతలు గల అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొని తమ అర్హత మేరకు ఉపాధి పొందాలని ఆయన సూచించారు. వైద్య రంగం, మార్కెటింగ్, భవన నిర్మాణరంగం, రిటైల్, ఫైనాన్స్, అకౌంట్స్ ఇలాంటి ప్రైవేట్ రంగాలలో పరిశ్రమల యాజమాన్యాలు వారికి అవసరమైన సిబ్బందిని ఎంపిక చేసుకోనున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అధిక సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ ను 9676047444, 9182477163, 6305197076 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పంచలింగాల చెక్ పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ కృష్ణకాంత్..

అమరావతి, జనవరి 20:సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు చెక్ పోస్టుల్లో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. ఈ సంధర్భంగా శనివారం కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు -పంచలింగాల చెక్ పోస్టును జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.

మద్యం, డబ్బు తరలించే వాహనాలను గుర్తించే విధంగా ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీలు చేయాలన్నారు. అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

పలు సూచనలు, సలహాలు చేశారు. సీసీ కెమెరాలు, గట్టి ఫోర్సును ఏర్పాటు చేసి బాగా మానిటరింగ్ చేయాలన్నారు. చెక్ పోస్టులలో 24 గంటలు తనిఖీలు నిర్వహించాలన్నారు.

వాహనాల తనిఖీలు విరామం లేకుండా రెగ్యులర్‌గా సీసీ కెమెరాలలో రికార్డ్ అవుతున్నాయా అనేది ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద అనుబంధ శాఖల సమన్వయంతో బాగా పని చేయాలన్నారు. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, కర్నూలు పట్టణ డిఎస్పీ కరణం.విజయశేఖర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు తాలుకా ఇంచార్జ్ సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, సెబ్ ఏఈఎస్ రాజశేఖర్ గౌడ్, కర్నూలు తాలుకా ఎస్సైలు ఉన్నారు.

రూ.5 వందల నోట్లపై రాముడి ఫొటో ముద్రించాలి

- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్

ముంబై జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రూ.5 వందల నోట్లపై రాముడి ఫొటో ముద్రించాలని గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. అమెరికా, థాయ్‌లాండ్ సహా పలు యూరప్ దేశాల్లో ఇప్పటికే కరెన్సీ నోట్లపై హిందూ దేవుళ్ల ఫొటోలను ముద్రించారని చెప్పారు. మహారాష్ట్రలో పర్యటిస్తున్న ఆయన ఓ సభలో మాట్లాడుతూ.. రూ.5 వందల నోటుపై శ్రీరాముడి చిత్రాన్ని ముద్రించాలని వంద కోట్ల మంది హిందువులు డిమాండ్ చేస్తున్నారన్నారు. దేశంలో వక్ఫ్ బోర్డు పేరుతో ఉన్న భూములను రిలీజ్ చేయాలని పేర్కొన్నారు. దేశ విభజన సమయంలో భారత్‌ను విడిచివెళ్లినవారి ఆస్తులను కాపాడేందుకు అప్పటి ప్రధాని నెహ్రూ వక్ఫ్ చట్టం తెచ్చారని ఆరోపించారు. ఒక్క మహారాష్ట్రలోనే వక్ఫ్‌బోర్డు పేరుతో 10 లక్షల ఎకరాలు ఉన్నాయని చెప్పారు.

సంస్థాగత నిర్మాణ బలోపేతమే లక్ష్యం

- ప్రజల్లోకి వందేళ్ల ఉద్యమ ప్రస్థానం
- బిజెపి మత పోకడను ఎదుర్కొండి
- జిల్లా స్థాయి సమావేశ నిర్ణయాలను వెల్లడించిన పోటు

ఖమ్మం, జనవరి 20:(నేటి నిజం ప్రతినిధి): పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్ట పరుస్తూ కార్యకర్తలను కార్యోన్ముకులను చేసేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సమావేశ నిర్ణయా లను పోటు ప్రసాద్ శనివారం వెల్లడి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ల ప్రస్థానంలో సాధించిన విజ యాలు, ఇదే సమయంలో ఎత్తుగడల వైఫల్యాలను ప్రజలకు వివరించి భవి ష్యత్తులో బలమైన పార్టీగా తీర్చిదిద్దే దుకు తీసుకోవాల్సిన కార్యక్రమాలను గ్రామ గ్రామాన వివరించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందు కోసం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సభలు, సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రసాద్ తెలిపారు. పార్టీ సభ్యత్వం గీటురాయిగా కార్యాచరణ మొదలవుతుందని ముఖ్యంగా శతాబ్ది సంవత్సరం సందర్భంగా పార్టీని విస్తృత పర్చడమే లక్ష్యంగా ముందు సాగనున్నట్లు తెలిపారు. బిజెపి మత విధానాలను ప్రజల్లోకి చొప్పించి తిరిగి అధికారంలోకి రావడానికి యత్నిస్తుం దన్నారు. అయోధ్య రామున్ని తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముందుకు తీసుకువచ్చిందని ప్రసాద్ ఆరోపించారు. మత రాజకీయాలను ఎదుర్కొనేందుకు సిపిఐ కార్యకర్తలు సంసిద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజక వర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశా లతో పాటు పార్లమెంటు స్థాయి సమా వేశాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రసాద్ తెలిపారు. పార్టీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే ందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.


తెలంగాణ రచయితల వేదిక - కరీంనగర్
ఆహ్వానం
పెసుగొండ బసవేశ్వర్ కవిత్వం
ప్రశ్నను మింగిన కాలం
పుస్తకావిష్కరణ సభ
తేది: 21 జనవరి 2024,ఆదివారం ఉ॥ 10 గంటలకు
వేదిక: విద్యుత్ ఇంజనీర్స్ సంఘ భవనం,స్పెన్సర్స్ ఎదురుగా,జగిత్యాల రోడ్,కరీంనగర్
సభాధ్యక్షులు : సి.వి.కుమార్ అధ్యక్షులు,తెలంగాణ రచయితల వేదిక-కరీంనగర్
ముఖ్య అతిథి : గుంటూరు లక్ష్మీనరసయ్య ప్రముఖ సాహితీ విమర్శకులు
పుస్తక ఆవిష్కర్త : డా॥నలిమెల భాస్కర్ కవి,అనువాదకులు,బహుభాషావేత్త
విశిష్ట అతిథులు : జి.వి.శ్యాంప్రసాద్

లోక్ అదాలత్‌తో సత్వర సేవలు.. స్వర్ణ ప్రసాద్

అమరావతి, జనవరి 20:సేవా రంగాలలో లోపాలకు సత్వర న్యాయం లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజిత న్యాయ సేవల అవగాహన కార్యక్రమం శనివారం యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన పరిపాలన భవనంలోని తాళ్లపాక అన్నమాచార్య సెనేట్ హాలులో నిర్వహించారు. వైవి యు లీగల్ సెల్, నోడల్ ఆఫీసర్ డా. ఆర్.వి.జయంత్ కశ్యప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పి జి కళాశాల ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా ప్రతి పౌరుడు న్యాయం పొందే హక్కు కల్పించిందన్నారు. అందులో భాగంగా అవసరమైన ప్రజలకు సత్వర న్యాయాన్ని అందించేందుకు శాశ్విత లోక్ అదాలత్ పనిచేస్తుందని ఇక్కడ లభించే తీర్పు సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో సమానమని, తీర్పు వెలువడ్డాక పైకోర్టుకు అప్పీల్ అనేది ఉండవని స్పష్టం చేశారు. రూ.కోటి విలువ గల వివాదాలు ఇక్కడ ప్రజాప్రయోజిత సేవ రంగాలకు సంబంధించి రవాణా, సమాచార, విద్యుత్, నీటి సరఫరా, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ప్రజా సేవలు, ప్రజారోగ్యం, బీమా సౌకరాయలు, విద్యాసంస్థలు, స్థిరాస్తి వ్యాపారం, ఉపాధి హామీ, బ్యాంకుల సేవా లోపాలు ఎదురైనప్పుడు పర్మనెంట్ లోకాదాలత్ సత్వర సేవలు పొందవచ్చన్నారు. 90 రోజుల్లో బాధితులకు స్వాంతన కలిగిస్తామని, గతంలో వెలువడిన తీర్పులను ఉదహరిస్తూ అవగాహన కల్పించారు. హిందూ వారసత్వ చట్టం- 1956 ద్వారా కూతుర్లకు కూడా ఆస్తి హక్కు ఉందని వివరించారు.

ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ? న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి వేదిక అన్నారు. సమస్య ఎదురైనప్పుడు ఆందోళన చెందకుండా న్యాయస్థానాలను ఆశ్రయించాలంటే చట్టాల పట్ల అవగాహన పొందాలన్నారు. ఇలాంటి వేదికలు దోహదపడతాయన్నారు. నిరంతర, మొబైల్, రోజువారీ, జాతీయ, మెగా శాశ్వత లోక్ అదాలత్‌ల ద్వారా బాధిత ప్రజలకు సేవలు అందుతున్నాయన్నారు. అనంతరం న్యాయపరమైన సందేహాలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా న్యాయపరంగా సూచనలు, సలహాలు అందజేశారు.

వైవీయూ కులసచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ? కార్యక్రమ నిర్వహణ సమన్వయ బాధ్యతను వైవియూ కు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ లీగల్ సెల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ వి జయంత్ కశ్యప్, లోక్ అదాలత్ కార్యాలయ సహాయకులు సయ్యద్ సాహేబ్, వైవీయూ అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సుమారు 2,000 రూపాయల విలువ కలిగిన ఎనిమిది అమృత్ ప్రాజెక్టులకు మహారాష్ట్రలోని సోలాపుర్‌లో శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 20:సుమారు 2,000 కోట్ల రూపాయల విలువైన ఎనిమిది అమృత్ (అటల్ మిషన్ ఫార్ రిజువినేశన్ ఆఫ్ అర్బన్ ట్రాన్స్ఫార్మేశన్ -ఎఎమ్ఆర్‌యుటి..అమృత్) ప్రాజెక్టులు ఎనిమిదింటి కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మహారాష్ట్ర లోని సోలాపుర్ లో ఈ రోజు న శంకుస్థాపన చేశారు. పిఎమ్ఎవై-అర్బన్ లో భాగం గా మహారాష్ట్ర లో నిర్మాణ పనులు పూర్తి అయిన 90,000 కు పైగా ఇళ్ళ ను, సోలాపుర్ లో రేనగర్ హౌసింగ్ సొసైటీ కి చెందిన 15,000 గృహాల ను దేశ ప్రజల కు శ్రీ నరేంద్ర మోదీ అంకితం చేశారు. ఈ ఇళ్ళ లబ్ధిదారుల లో వేల కొద్దీ చేనేత కార్మికులు, విక్రేతలు, మరమగ్గాల శ్రమికులు, వ్యర్థ పదార్థాల ను సేకరించే వారు, బీడీ కార్మికులు, డ్రైవర్ లు.. తదితర వ్యక్తులు ఉన్నారు. ఇదే కార్యక్రమం లో ఆయన పిఎమ్ స్వనిధి తాలూకు 10,000 మంది లబ్ధిదారుల కు ఒకటో కిస్తు మరియు రెండో కిస్తు ల పంపిణీ ని కూడా ప్రారంభించారు.

జనసమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, జనవరి 22 వ తేదీ నాడు అయోధ్య ధామ్ లో రామ మందిరం లో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఉన్నందువల్ల దేశ ప్రజలందరి లో భక్తి భావం పొంగిపొర్లుతోందన్నారు. "ఒక చిన్న గుడారం లో ప్రభువు రాముని యొక్క దర్శనం తాలూకు దశాబ్ద కాలం నుండి కలుగుతున్న వేదన నుండి ఇక విముక్తి లభించనుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. పదకొండు రోజుల పాటు కఠినమైన ధర్మ సంబంధి నియమాల ను మునులు, సాధువుల మార్గదర్శకత్వం లో అత్యంత నిష్ఠ తో తాను అనుసరిస్తున్నట్లు, మరి పౌరులు అందరి ఆశీర్వాదాల తో ప్రాణ ప్రతిష్ఠ ను నిర్వహించవచ్చునన్న విశ్వాసం తన లో ఉన్నట్లు ఆయన తెలిపారు. తన పదకొండు రోజుల ప్రత్యేక ఆచార నియమాల పాలన ను మహారాష్ట్ర లోని నాసిక్ లో పంచవటి వద్ద మొదలు పెట్టిన సంగతి ని ప్రధాన మంత్రి గుర్తు చేశారు. ఈ భక్తి పూర్వకమైన ఘట్టం లో సమాంతరం గా మహారాష్ట్ర కు చెందిన ఒక లక్ష కు పైగా కుటుంబాలు వారి 'గృహ ప్రవేశాన్ని' పెట్టుకొన్నందుకు ఆయన సంతోషాన్ని వెలిబుచ్చారు. "జనవరి 22 వ తేదీ నాడు సాయంత్రం పూట ఈ ఒక లక్ష కుటుంబాల సభ్యులు వారి వారి పక్కా ఇళ్ళ లో రామ జ్యోతి ని వెలిగించనుండడం చాలా సంతోషాన్ని ఇచ్చే విషయం" అని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభ్యర్థించిన మీదట ప్రజలు వారి వారి మొబైల్ ఫోన్ లలో ఫ్లాశ్ ల ను వెలిగించడం ద్వారా రామ జ్యోతి తాలూకు ప్రతిజ్ఞ ను స్వీకరించినట్లు సూచన చేశారు.

ఈ రోజు న ప్రారంభం అయినటువంటి ప్రాజెక్టుల కు గాను మహారాష్ట్ర లో ప్రజల కు ప్రధాన మంత్రి అభినందనల ను తెలియజేశారు. మహారాష్ట్ర కు లభించిన ఈ వైభవాని కి సంబంధించిన ఖ్యాతి ప్రగతిశీల రాష్ట్ర ప్రభుత్వాని ది మరియు రాష్ట్ర ప్రజల యొక్క కఠోర శ్రమ దీ అని ఆయన అన్నారు.

"మనం ఆడే మాటలు మరియు చేసే వాగ్దానాల విషయం లో సత్య సంధత ఎంతైనా అవసరం అని రాముడు మనకు బోధిస్తూ వచ్చారు" అని ప్రధాన మంత్రి అన్నారు. సోలాపుర్ లో వేల సంఖ్య లో పేదల కోసం చెప్పుకొన్న సంకల్పం ఈ రోజు న వాస్తవ రూపం దాల్చడం పట్ల ప్రధాన మంత్రి ఆనందాన్ని వ్యక్తం చేశారు. పిఎమ్ ఆవాస్ యోజన లో భాగం గా అతి పెద్ద ది అయినటువంటి సొసైటీ ని ఈ రోజు న ప్రారంభించుకోవడం జరుగుతున్నది అని ప్రధాన మంత్రి ఉద్విగ్నం గా తెలిపారు. అటువంటి ఇళ్ళ లో నివసించడాన్ని గురించి తాను చిన్నతనం లోనే అభిలాష ను కలిగి ఉన్నట్లు ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. "వేల కొద్దీ కుటుంబాల కలలు నెరవేరుతూ ఉండడం, మరి వారి యొక్క దీవెన లు నా అత్యంత ఘనమైన సంపద లా మారడం ఎక్కడలేనటువంటి సంతృప్తి ని ప్రసాదిస్తున్నాయి'' అని వ్యాఖ్యానించినప్పుడు ప్రధాన మంత్రి కళ్లు చెమర్చాయి. ఈ ప్రాజెక్టు కు శంకుస్థాపన చేసిన రోజు ననే, ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత, ప్రజల కు వారి ఇంటి తాళం చెవుల ను అప్పగించడం కోసం స్వయం గా తరలివస్తాను అంటూ హామీ ని ఇచ్చిన సంగతి ని ఆయన జ్ఞప్తి కి తెచ్చారు. "ఇవాళ మోదీ ఇచ్చిన హామీ ని నిలబెట్టుకొన్నాడు" అని ఆయన అన్నారు. "మోదీ హామీ ని ఇచ్చాడు అంటే ఆ హామీ ని నిలబెట్టుకొంటాడు" అని ఆయన అన్నారు. ఈ రోజు న గృహాల ను అందుకొన్న వ్యక్తులు, మరి వారి కి చెందిన తరాలు ఇది వరకు యాతనల ను ఎదుర్కొన్నారని, గూడు లేని కారణం గా అవస్థలు పడ్డారు అని ప్రధాన మంత్రి ప్రముఖం గా పేర్కొంటూ, ఆ ఇక్కట్టు ల వలయం ఇక మీదట బద్దలు అయినట్లే, భావి తరాలు అవే ఇబ్బందుల ను ఎదుర్కోవలసిన పని ఉండదు మరి అని ఆయన అన్నారు. "జనవరి 22 వ తేదీ నాడు కాంతులీననున్న రామ జ్యోతి పేదరికం చీకటి ని పారదోలేందుకు ఒక స్ఫూర్తి గా నిలవనుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరి కి సంతోషభరితమైన జీవనం లభించాలి అని ఆయన కోరుకున్నారు.

ఈ రోజు న నూతన గృహాల ను స్వీకరిస్తున్న కుటుంబాలు సంతోషం తో, సమృద్ధి తో విలసిల్లాలి అని ఆ ఈశ్వరుడిని ప్రధాన మంత్రి ప్రార్థించారు. "దేశం లో సుపరిపాలన నెలకొనాలి, మరి దేశం లో నిజాయతీ రాజ్యం ఏలాలి, దీనికి గాను శ్రీ రాముని ఆదర్శాల ను అనుసరించాలి అని మా ప్రభుత్వం ఒకటో రోజు నుండి ప్రయత్నిస్తూ వస్తున్నది. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ మరియు సబ్‌కా ప్రయాస్.. ఈ మంత్రం రామ రాజ్యం నుండే ప్రేరణ ను పొందింది" అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. రాంచరిత్ మానస్ ను ప్రధాన మంత్రి ఉట్టంకిస్తూ, పేద ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుంది అని పునరుద్ఘాటించారు.

పక్కా ఇళ్ళు మరియు టాయిలెట్ ల వంటి మౌలిక సదుపాయాలు లోపించిన కారణం గా పేద ప్రజలు గౌరవాని కి నోచుకోలేకపోయిన కాలం అంటూ ఉండింది అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గుర్తు కు తెచ్చారు. ఈ స్థితి యే ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ళు మరియు టాయిలెట్ సమస్యల పట్ల శ్రద్ధ తీసుకోవడాని కి బాట ను పరచింది. మరి పది కోట్ల 'ఇజ్జత్ ఘర్' లను, ఇంకా నాలుగు కోట్ల పక్కా ఇళ్ళ ను ఒక ఉద్యమం తరహా లో అందించడం జరిగింది అని ఆయన చెప్పారు.

ప్రజల ను పెడదోవ పట్టించడం కన్నా, 'శ్రమ ను గౌరవించడం', 'ఆత్మనిర్భర కార్మికుడు', మరియు 'పేదల సంక్షేమం' అనే మార్గం లో ప్రభుత్వం నడుస్తోంది అని ప్రధాన మంత్రి వివరించారు. "మీరు పెద్ద పెద్ద కలల ను కనండి. మీ యొక్క స్వప్నాలే నా యొక్క సంకల్పాలు గా ఉంటాయి'' అని ప్రధాన మంత్రి హామీ ని ఇచ్చారు. తక్కువ ఖర్చు లో పట్టణ ప్రాంతాల లో ఇళ్ళు, మరి వలస శ్రమికుల కోసం న్యాయమైన కిరాయి తో కూడిన సొసైటీ లు అనే అంశాల ను ఆయన ఈ సందర్భం లో ప్రస్తావించారు. "పని ప్రదేశాని కి దగ్గర లోనే నివాసాల ను అందించడం కోసం మేం కృషి చేస్తున్నాం" అని ఆయన అన్నారు.

గిరిజనుల 16 పథకాలు ఎందుకు రద్దు చేశారు..జగన్‌ను నిలదీసిన చంద్రబాబు

విశాఖపట్నం, జనవరి 20: తమ ప్రభుత్వం అరకు కాఫీని పరిచయం చేస్తే.. వైసీపీ ప్రభుత్వం వచ్చి గంజాయిని పరిచయం చేసిందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో నేడు జరిగిన టీడీపీ 'రా కదలిరా' బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తనకు బాగా ఇష్టమైన ప్రాంతం అరకు అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రకృతి రమణీయతకు, ప్రశాంతతకు నిలయం అరకు అని, ఇక్కడ పండించే పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. 'అరకు కాఫీ' పేరును తానే పెట్టానని అన్నారు. అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేశామన్నారు

. టీడీపీ కాఫీని పరిచయం చేస్తే.. వైసీపీ గంజాయిని పరిచయం చేసిందని ఫైర్ అయ్యారు.

ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఒక్క మంచిపని అయినా చేశారా అని చంద్రబాబు ప్రశ్నించారు. బటన్ నొక్కడం తప్ప గిరిజనులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ''గిరిజన ప్రాంతంలో ఎక్కడైనా రహదారి వేశారా సకాలంలో వైద్యం అందకపోవడంతో చిట్టంపాడుకు చెందిన గర్భిణి చనిపోయారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకుపోవాలంటే అంబులెన్స్ పంపలేదు. స్కూటర్‌పై ఎక్కించుకొని ఇంటికి తీసుకుపోవాల్సిన పరిస్థితి. ఆయన నొక్కే బటన్ ఒకటి.. బొక్కే బటన్ ఒకటి. జగన్ దోచేది ఎక్కువ.. జనాలకు ఇచ్చేది తక్కువ. విద్యుత్ ఛార్జీలు ఐదు రెట్లు పెంచేశారు" అని చంద్రబాబు విమర్శించారు.

నమ్మించి మోసం చేసే వ్యక్తి జగన్ అని అన్నారు. అడ్డగోలుగా ధరలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. గిరిజనుల కోసం తాము 16 పథకాలు ప్రత్యేకంగా పెట్టామని.. ఐదేళ్ల పాలనలో 16 గిరిజన పథకాలను రద్దు చేసిన వ్యక్తి జగన్ అని ఫైర్ అయ్యారు చంద్రబాబు. ఈ 16 పథకాలను ఎందుకు రద్దు చేశారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు చంద్రబాబు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం కూడా రద్దు చేశారన్నారు. గిరిజనుల పిల్లలు చదువుకోవడం జగన్‌కు ఏమాత్రం ఇష్టం లేదని, అందుకే గిరిజనులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తుంటే దాన్ని కూడా తీసేశారని ఆరోపించారు చంద్రబాబు.

నైపుణ్యం కోసం ఏర్పాటు చేసిన శిక్షణాకేంద్రాలను సైతం జగన్ తీసేశారని విమర్శించారు చంద్రబాబు. గిరిపుత్రిక కల్యాణపథకం తీసుకొస్తే.. దాన్నీ రద్దు చేశారన్నారు. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత టీడీపీది అని పేర్కొన్నారు. గిరిజనుల సహజ సంపద దోచుకునే వ్యక్తి జగన్ అని విమర్శించారు. . కాగా, పోలవరం ప్రాంతాలన్నింటిని కలిపి కొత్త జిల్లాను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.

భరోసా కేంద్రానికి కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

- అర్హులైన మహిళా అభర్థులు దరఖాస్తులు చేసుకోవాలి :ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 20 (నేటినిజం ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మహిళా భరోసా కేంద్రానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన మహిళా అభ్యర్థుల నియామకాల కొరకు దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. భరోసా సెంటర్ భద్రాద్రి కొత్తగూడెం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్(01),నపోర్ట్ పర్సన్(02),లీగల్ సపోర్ట్ పర్సన్(01), మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఏఎన్ఎం(01) పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సర్వీస్ రెగ్యులరైజేషన్ హక్కులు లేకుండా కాంట్రాక్టు ప్రాతిపదికన భరోసా సెంటర్ కొరకు మహిళా ఉద్యోగులను భర్తీ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. అర్హులైన మహిళా అభ్యర్థులు జనవరి 21వ తేది నుండి ఫిబ్రవరి 01వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగ నియామకాలు ఒక సంవత్సరం కాల వ్యవధి కొరకు మాత్రమేనని, అనంతరం అదే కాల వ్యవధి ఆవశ్యకత, బడ్జెట్ ప్రకారం ప్రతి సంవత్సరం పొడిగించబడుతుందని అన్నారు. బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్, ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్, తగిన పత్రాలన్నింటిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని ఇన్వార్డ్ సెక్షన్ లో అందించాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేదీ ఫిబ్రవరి 01వ తేది సాయంత్రం 5 గంటల వరకు సమయం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ఇ.విజయ్ బాబు,ఏఆర్ అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఏదైనా సమాచారం కొరకు పీటీమ్ ఎస్ఐ రమాదేవిని ఈ 8712682131 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరని తెలిపారు.

సీసీఆర్ఏఎస్ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం 'ఆయుష్ దీక్ష'కు శంకుస్థాపన

న్యూఢిల్లీ, జనవరి 20:ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్'కు చెందిన 'ఆయుష్ దీక్ష - భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం' నిర్మాణానికి శంకుస్థాపన జరగనుంది. , ఒడిశా భువనేశ్వర్‌లోని భరత్‌పూర్‌లోని 'సెంట్రల్ ఆయుర్వేద రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్'లో (సీఏఆర్ఐ) జరుగుతుంది.

కేంద్ర ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్, భువనేశ్వర్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి అపరాజిత సారంగి, న్యూదిల్లీ సీసీఆర్ఏఎస్ డైరెక్టర్ జనరల్ ప్రొ. వైద్య రబీనారాయణ ఆచార్య, భువనేశ్వర్ సీఏఆర్ఐ డైరెక్టర్ డా. ఎం.ఎం.రావు, ఇతర ప్రముఖులు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతారు.

రూ.30 కోట్ల అంచనా వ్యయంతో ఆయుష్ దీక్ష ప్రాజెక్టును అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తారు.

ఒక్కోటి 30-40 మందికి శిక్షణ ఇవ్వగల రెండు ఆడిటోరియంలు, శిక్షణార్థులకు వసతి, వీఐపీ సూట్‌లు, ప్రకృతి గ్రంథాలయం, సమావేశాల గది, తగినంత పార్కింగ్ స్థలం, ఆధునిక వంటగది, భోజనశాల, ఇతర అవసరమైన సౌకర్యాలతో దీనిని నిర్మిస్తారు.

ఆయుష్ రంగంలో శిక్షణను, ప్రత్యేకంగా ఆయుర్వేద విభాగంలో వాటాదార్లందరికీ జాతీయ స్థాయి బోధన, శిక్షణను ఇక్కడ అందిస్తారు. సామర్థ్య అభివృద్ధికి, ఆయుర్వేదంలో మానవ వనరులను బలోపేతం చేయడానికి, పరిశోధన ఉ అభివృద్ధిని సులభతరం చేయడానికి, అధిక నాణ్యత ప్రమాణాలను కొనసాగించడానికి, స్వయం సమృద్ధిని సాధించడంతో పాటు సొంతంగా ఆదాయాన్ని సంపాదించేందుకు ఇతర జాతీయ సంస్థల సహకారంతో ఇక్కడ బోధన, శిక్షణ ఇస్తారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన స్వయంప్రతిపత్త సంస్థ భువనేశ్వర్‌లోని సీఏఆర్ఐ. కొత్త కేంద్రంలో సంవత్సరం పొడవునా శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయి. ఆయుష్ రంగంలో నాణ్యమైన మానవ వనరులను సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ ఇది.

జర్నలిస్ట్ పార్థివదేహానికి మాజీ మంత్రి ఘన నివాళి

-తొర్రూరు వర్కింగ్ జర్నలిస్ట్ బోగోజు సురేష్ అకాల మరణం.

మహబూబాబాద్, జనవరి 20:(నేటినిజం ప్రతినిధి): తొర్రూరు డివిజన్ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా నిరుపేదల సమస్యలను తన కలంతో బహిర్గతం చేస్తూ నిరుపేదల పక్షపాతిగా, నిస్వార్థ సేవకు నిదర్శనంగా, మృదుస్వభావిగా పేరు గడించిన స్వతంత్ర టీవీ తొర్రూరు వర్కింగ్ జర్నలిస్ట్ బోగోజు సురేష్ శనివారం గుండెపోటుతో అకాల మరణం చెందగా పలువురు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బోగోజు సురేష్ పార్థివదేహాన్ని తొర్రూరు పట్టణ కేంద్రంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించి పూలమాలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.. బోగోజు సురేష్ నిత్యం ప్రజా సమస్యలపై వెనుకంజ వెయ్యకుండా తన కలంతో గలమెత్తిన నిస్వార్థ విలేఖరి అని కొనియాడారు. అతని అకాల మరణం నిస్వార్థ వర్కింగ్ జర్నలిస్టులకు, నిరుపేద ప్రజలకు తీరని లోటని, సురేష్ అకాల మరణం తనను కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి దయన్న సురేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అకాల మరణం పొందిన సురేష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. వారి కుటుంబ సభ్యులకు నా పరంగా, బిఆర్ఎస్ పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జెడ్పి ఫ్లోర్ లీటర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మదనపల్లి రామచంద్రయ్య, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

16 వేలకు పైగా బియ్యపు గింజలతో అయోధ్య రామాలయ నమూనా..!

-జగిత్యాలకు చెందిన గుర్రం దయాకర్ కళా నైపుణ్యం

హైదరాబాద్ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈ నెల 22న అయోధ్య రామ మందిరంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరగనున్న నేపథ్యంలో స్వర్ణకారులు, సూక్ష్మ కళాకారులు, నేత కార్మికులు తదితరులు తమతమ కళా నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. శ్రీరాముడు, సీతాదేవి, అయోధ్య రామాలయం ఇలా తమకు తోచిన నమూనాలను రూపొందిస్తూ రామయ్యపై భక్తిని చాటుకుంటున్నారు. తాజాగా జగిత్యాలకు చెందినా ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, గిన్నెస్ రికార్డ్ హోల్డర్, డాక్టర్ గుర్రం దయాకర్ బియ్యం గింజలతో అయోధ్య రామాలయ నమూనాను రూపొందించారు. ఈ రామాలయ నమూనా రూపకల్పన కోసం డాక్టర్ దయాకర్ ఏకంగా 16 వేలకు పైగా బియ్యపు గింజలను వినియోగించారు. ఈ కళాఖండాన్ని దయాకర్ దేశ ప్రధాని నరేంద్ర మోదీకి అందజేయనున్నారు. ఈ కళాఖండం రూపకల్పనపై ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ అకుంఠిత దీక్షవల్లనే ఇప్పుడు రామాలయ నిర్మాణం జరిగింది. ఇది భారతదేశానికి గర్వకారణం. సనాతన ధర్మం గొప్పతనం. ఈ సందర్భంగా ఒక సూక్ష్మ కళాకారుడిగా, రామ భక్తునిగా ఈ కళాఖండాన్ని రూపొందించాను' అని తెలిపారు.'16 వేలకు పైగా బియ్యపు గింజలతో రూపొందించిన ఈ కళాఖండాన్ని ప్రధాని మోదీకి అందజేస్తా. ఈ కళాఖండాన్ని తయారు చేయడానికి 60 గంటల సమయం పట్టింది. ఇంత అద్భుతమైన కళాఖండాన్ని ఇప్పటివరకు ప్రపంచంలో ఎవరు తయారు చేయలేదు. ఈ కళాఖండాన్ని రూపొందించడం నా అదృష్టంగా భావిస్తున్నా' అని డాక్టర్ దయాకర్ చెప్పారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్సే -ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్, జనవరి 20:రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ధీమాను వ్యక్తం చేశారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ ఉంటుందని పేర్కొన్నారు. 2014 లోనూ నరేంద్ర మోదీ ప్రభంజనంలోనూ కరీంనగర్ లో బీఆర్ఎస్ గెలిచిందని అన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ మూడవ స్థానానికే పరిమితమైందని ఆరోపించారు. కాంగ్రెస్ సొంతంగా ఇక్కడ గెలిచింది లేదని, ఎమ్మెస్సార్ కూడా బీఆర్ఎస్ సపోర్ట్ తోనే గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం తమకు లేదు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును శిరసావహిస్తామని, ప్రజా తీర్పును గౌరవిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి పోరాడుతామని, అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తామని తెలిపారు.బీఆర్ఎస్‌ను ఎవరూ చీల్చలేరని స్పష్టం చేశారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో అత్యధిక కార్పొరేటర్లు బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని,ఇక్కడ అవిశ్వాసం ఉండబోదని అన్నారు. 45 రోజుల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపించారు. కరీంనగర్ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల విషయంలో రాజకీయాలు అవసరం లేదని తెలిపారు. ' అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్టాపనను రాజకీయ కోణంలో చూడం. రాముడు అందరివాడు. దైవ కార్యక్రమం ఎవరు చేసినా సంతోషిస్తాం. స్వాగతిస్తామని' గంగుల కమలాకర్ అన్నారు.

KAARTHIKA
శ్రీకార్తీక డెవలపర్స్ సౌహితీ కిరణ
సంయుక్త ఆధ్వర్యంలో
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది కవితలపోటీ ప్రథమ బహుమతి:రూ.2500/-, ద్వితీయ బహుమతి:రూ.2000/-,
తృతీయ బహుమతి రూ.1500/-రెండు ప్రత్యేక బహుమతులు:ఒక్కొక్కటి రూ.1000/-
నియమ నిబంధనలు: 1)ఉగాది కవితలపోటీ అంటే కేవలం ఉగాది గురించే రాయనక్కరలేదు. కవిత ఏ అంశానికీ చెందినదైనా ఉండవచ్చు. కవిత 20లైన్లకు తక్కువగాకుండా 30లైన్లకు మించకుండా ఉండాలి
2) కవిత ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం/ప్రసారం కాలేదనీ, దేనికీ అనుకరణ/అనువాదం కాదనీ, ఏ బ్లాగులోనూ పెట్టలేదనీ, మరెక్కడా పరిశీలనలో లేదనీ హామీపత్రం జతపరచాలి.
3) కవిపేరు, చిరునామా, ఫోన్ నెంబరు వగైరా కవితవున్న పేపరుపై కాకుండా హామీపత్రంపై ఉండాలి
4) కవిత పంపే కవరుమీ

మరిపెల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభం

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-మల్లారం, మర్రిపెల్లి గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీ

రాజన్న సిరిసిల్ల, జనవరి 20::(నేటినిజం ప్రతినిధి): మరిపెల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభం అవుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ రూరల్ మండలం మల్లారం,మర్రిపెల్లి గ్రామంల్లో కృతజ్ఞత ర్యాలీలో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. మల్లారం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ జెండా గద్దెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన ప్రజానికానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంత గొప్ప విజయాన్ని కట్టబెట్టిన మీకు రుణపడి ఉంటానన్నారు. గతంలో ఉన్నట్టుగానే మీ ఇంటి బిడ్డగానే మీ మధ్యలో ఉంటూ మీకు సేవ చేస్తానని అన్నారు. పేదప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.

గత ప్రభుత్వం అభివృద్ధి పేర 6 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్నీ అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత వారికే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా అప్పులు చేసి కనీసం మున్సిపాలిటీలకు కరెంట్ బిల్లు కట్టలేని దుస్థితిని తెచ్చింది అన్నారు.

ఇక్కడ ప్రాంత సమస్యలపై ఆందోళన చేసిన వాడిగా ఇక్కడి రైతాంగానికి మేలు జరిగే మరిపెల్లి చెరువు రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని అన్నారు. దీనివల్ల చాలా వరకు గ్రామాల్లో సాగునీటికి, త్రాగునీటికి ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయన్నారు.

ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అరోగ్యానికి అమలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మొదటగా మహిళా తల్లులకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంపు జరిగిందని అన్నారు.

మనోహరాబాద్-కొత్తపల్లి మార్గంలో కొత్తగా కొమురవెల్లిలో రైల్వేస్టేషన్

కొమురవెల్లి జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కొమురవెల్లి మల్లన్న భక్తుల కల నెరవేరబోతోంది. మనోహరాబాద్-కొత్తపల్లి మార్గంలో మార్గంలో కొత్తగా కొమురవెల్లిలో రైల్వేస్టేషన్ నిర్మించనున్నది. దీంతో రైలు ఆగేందుకు మార్గం సుగమమైంది. భక్తుల విజ్ఞప్తి మేరకు సాధ్యాసాధ్యాలపై చర్చించిన రైల్వేశాఖ.. కొమురవెల్లి మల్లన్న జాతర సందర్భంగా.. రైల్వేహాల్ట్ స్టేషన్ నిర్మాణానికి అంగీకారం తెలిపింది. లకుడారం, దుద్దెడ స్టేషన్ల మధ్య కొమురవెల్లిలో కొత్త హాల్ట్ స్టేషన్ నిర్మాణానికి రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రైల్వే అధికారుల నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.జాతర ప్రారంభానికి ముందుగా కొమురవెల్లి మల్లన్న భక్తులకు మోదీ ప్రభుత్వం అందించిన కానుక, ఈ రైల్వేస్టేషన్ అన్నారు. మల్లన్న భక్తులకు రైల్వేమార్గం త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని.. రైల్వేస్టేషన్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా భక్తుల తరపున ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో ప్రతి ఏటా సంక్రాంతి సమయంలో మొదలై.. ఉగాది వరకు మల్లన్న జాతర వైభవంగా సాగుతుంది. ఈ జాతరకు లక్షలా దిమంది భక్తులు తరలివస్తుంటారు.

వేములవాడ, విలీన గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తాం

-మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి

-23వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం

రాజన్న సిరిసిల్ల, జనవరి 20::(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 23వ వార్డులో టియుఎఫ్ఐడీసి 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.6 లక్షలు, టియుఎఫ్ఐడిసి నిధులు రూ.3 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ ఆసుపత్రులతో నిత్యం ప్రజలతో రద్దీగా ఉండడం వలన గుంతలు గుంతలుగా ఉన్న రోడ్లతో వాహనదారులకు ఇబ్బంది అవుతుందని పాలకవర్గం అనుమతితో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గతంలోనే టెండర్ పూర్తి అయిందని, ఎలక్షన్ కోడ్ కారణంగా పనులను ప్రారంభించలేకపోయామని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో టియుఎఫ్ఐడిసి నిధులు 20 కోట్ల రూపాయలతో ఇబ్బందికరంగా ఉన్న వార్డులలో అంతర్గత రోడ్లు సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా మిగతా వార్డులలో, విలీన గ్రామాల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల నిధుల కోసం గత నెలలో జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి వచ్చిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి విన్నవించడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి, నిధుల మంజూరికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిధులు మంజూరు కాగానే మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. వేములవాడ పట్టణ సమగ్ర అభివృధ్ధే ధ్యేయంగా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తుందని, రానున్న రోజుల్లో పాలకవర్గ సహకారంతో వేములవాడ పట్టణాన్ని, విలీన గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజల సహకారం ఉంటేనే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, ఏఈ నర్మద, రిపోర్టర్ బాబు, నాగుల యాదగిరి, శ్రీనివాస్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ప్రభుత్వ పరంగా సహకారమందిస్తాం

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-కళా సంస్థల సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల, జనవరి 20::(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని సాయినగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య నూతన సంవత్సర- 2024 క్యాలెండర్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. ముందుగా సంస్థ వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కళ అన్నది సంస్కృతికి మూలాధారమని, కళాకారులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహకారం చేస్తామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో కళా సంస్థల వ్యవస్థాపకులు అధ్యక్షులు ఎల్ల పోశెట్టి, గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, అధ్యక్షులు సావన పెల్లి శ్రీనివాస్, ప్రధానకార్య దర్శి వారాల దేవయ్య, మానువాడ లక్ష్మి నారాయణ, గుమ్మడి రాజేశం, సోమినేని బాలు, వెంపటి సంతోష్ పాల్గొన్నారు.

చెక్కపల్లి గ్రామంలో నూతన గోదాం ప్రారంభం

రాజన్న సిరిసిల్ల, జనవరి 20::(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గోదాంను శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం యాదవ్, జడ్పీటిసి ఏష వాని తిరుపతి, పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త కుప్పలో ఆధార్, పాన్, ఎటిఎం కార్డులు

-14 ఏళ్లుగా పోస్ట్ మాన్ నిర్వాకం ..

హైదరాబాద్, జనవరి 20: అన్ని రకాల పనులకు ఆధార్ కార్డు అనివార్యంగా మారింది. సిమ్ కార్డు నుంచి విమాన టికెట్ వరకు అన్నింటికీ ఆధార్ కార్డు తప్పనిసరి. కానీ దాన్ని ఓ పోస్ట్ మ్యాన్ చెత్తలో పడేసిన వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. చెత్త కుప్పలో వేల సంఖ్యలో ఆధార్, పాన్, లెటర్లు కనిపించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా చౌడపూర్ లో చోటుచేసుకుంది.

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో నరసింహులు వ్యక్తి పోస్ట్ మాన్ పనిచేస్తున్నాడు. పోస్టాఫీసులకు వచ్చిన ఆధార్ కార్డు, పాన్ కార్డు, లెటర్లు ఎవరికి ఇవ్వకుండా వచ్చినవాటన్నింటిని కార్యాలయంలోనే పడేశాడు. అలా ఒకటికాదు రెండు కాదు 2011 నుంచి లబ్ధిదారులకు వచ్చిన ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, ఏటీఎంలు, లెటర్లను చెత్త కుప్పలో పడేసాడు. దాదాపు 14 సంవత్సారాల ఆదార్, పాన్, ఏటీఎంలు, లెటర్లు అన్నీ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో వేయడంతో గ్రామప్రజలు షాక్ తిన్నారు.

గత14 ఏళ్లుగా వచ్చినవన్నీ పోస్టాఫీసులో చెత్తలా పేరుకుపోతుండటంతో ఎలాగైనా చెత్తకుప్పలో పడివేయడం మంచిదని భావించాడు. గ్రామపంచాయతీకి కాల్ చేశాడు. దీంతో గ్రామ పంచాయితీ ట్రాక్టర్ అక్కడకు రావడంతో అధార్, పాన్, లెటర్లు, ఏటీఎంలు అన్నీ మూటలో తీసుకుని వచ్చి చెత్తకుప్పలో పారివేయడంతో పోస్ట్ మాన్ భాగోతం వెలుగుచూసింది. కార్యాలయానికి వచ్చినవన్నీ అలాగే పడివేయడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. దీంతో నిర్లక్ష్యం వహించిన పోస్ట్ మ్యాన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

బంజారాహిల్స్‌లో అగ్ని ప్రమాదం.. మూడు కార్లు దగ్ధం



హైదరాబాద్, జనవరి 20: నగరంలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 4లో అగ్ని ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు హోటల్‌లో మంటలు చెలరేగాయి. పార్కింగ్‌లోని మూడు కార్లకు మంటలు అంటుకోవడంతో కార్లు కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

రాయలసీమ నిజదర్శన దీక్షను విజయవంతం చేయండి..

అమరావతి, జనవరి 20:ఈనెల 27న నంద్యాలలో రాయలసీమ సమస్యలపై నిర్వహించతలపెట్టిన రాయలసీమ నిజదర్శన దీక్షను విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి అన్నారు. శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో "రాయలసీమ నిజదర్శన దీక్షకు " సంబంధించి కరపత్రాలను సమితి నాయకులు విడుదల చేశారు.

ఈ సందర్భంగా వై.యన్.రెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర, కృష్ణా నదుల్లో నీరు ప్రవహిస్తున్నా, రాయలసీమకు చట్టబద్ధమైన నీటి హక్కులున్నా ప్రాజెక్టులు నీరు పొందలేకపోవడానికి గల కారణాలను విశ్లేషించి, తగిన కార్యాచరణ చేపట్టడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాల్సిన ఈ కార్యక్రమాలను విస్మరించి, రాయలసీమ ఎత్తిపోతల పూర్తి అయ్యేవరకు, గోదావరి జలాలు మళ్ళించేంత వరకు ఆగండని మభ్యపరిచే కార్యక్రమాలు పాలక, ప్రతిపక్ష పార్టీలు చేపట్టాయని ఆరోపించారు.

రాజ్యాంగం, బచావత్ ట్రిబ్యునల్, రాష్ట్ర విభజన చట్టం రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కల్పించిన నీటి హక్కులకు తూట్లు పొడుస్తూ కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 6న తీసుకొని వచ్చిన చీకటి చట్టం రద్దుకై పోరాడాలని పాలకులు, రాజకీయ పార్టీలను కోరుతున్నామన్నారు.రాయలసీమ అభివృద్ధికి చెరువుల నిర్మాణం, పునరుద్ధరణ, పెన్నా నది పునరుజ్జీవనకు ప్రత్యేక సాగునీటి కమిషన్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఏజీఎం శివనాగిరెడ్డి, మహమ్మద్ పర్వేజ్, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, శివరామిరెడ్డి, పట్నం రాముడు, క్రిష్ణమోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జూపల్లె గోపాల్ రెడ్డి, రాఘవేంద్రగౌడ్, షణ్ముఖరావు, సుదర్శన్, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.

సినీ పరిశ్రమకు ఎన్టీఆర్, ఏఎన్నార్ రెండు కళ్లు -మెగా స్టార్ చిరంజీవి..

అమరావతి, జనవరి 20:సవంకాలీన రచయితల్లో యండమూరి వీరేంద్రనాథ్ కి ఎవరూ సాటి లేరని మెగాస్టార్ చిరంజీవి కొనియాడాడు. యండమూరి రాసిన 'అభిలాష' నవల ఆధారంగా తెరకెక్కిన సినిమాతోనే సినీ పరిశ్రమలో తన స్థానం సుస్థిరమయిందని చెప్పారు. తన బయోగ్రఫీ రాసుకునే సమయం తనకు ఉండదని? అందుకే ఆ బాధ్యతను యండమూరికి అప్పగిస్తున్నానని తెలిపారు. లోకనాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ 28వ వర్ధంతి, ఏఎన్నార్ శత జయంతి వేడుకల కార్యక్రమానికి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాహిత్య పురస్కారం, జీవన సాఫల్య పురస్కారాలను రచయిత యండమూరి వీరేంద్రనాథ్ కు ప్రదానం చేశారు మెగాస్టార్..

అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. యండమూరి నవలలు చదివితే యువతకు ఆలోచన, జ్ఞాపకశక్తి పెరుగుతాయని చెప్పారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇద్దరూ సినీ పరిశ్రమకు రెండు కళ్లువంటి వారని అన్నారు. ఇద్దరూ తనకు దైవ సమానులని? తనకు ఎన్నో మంచి సలహాలు ఇచ్చారని చెప్పారు. వారితో కలిసి నటించడం తన పూర్వ జన్మ సుకృతమని అన్నారు. వారితో తనకున్న అనుభవాలను మర్చిపోలేనని చెప్పారు.

ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌కి నిజమైన వృత్తి వారసుడు మెగాస్టార్ చిరంజీవియే అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయ.. మెగాస్టార్ చిరంజీవి వలన తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని ప్రశంసలు కురిపించారు. రాజకీయ నాయకుడు ప్రజల్లో ఉండాలని అంకురార్పణ చేసింది మాత్రం ఎన్టీఆరే అని గుర్తుచేశారు. ఇక, ఎన్టీఆర్, ఏఎన్ఆర్, చిరంజీవిని ఏ ఒక్క వర్గానికి పరిమితం చేయొద్దు అని విజ్ఞప్తి చేశారు

మోత్కూర్ మున్సిపాలిటీలో అవిశ్వాసం సెగలు..

నల్గొండ , జనవరి 20: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో అవిశ్వాసం సెగలు ఆజ్యం పోసుకున్నాయి.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తో యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ చైర్మన్‌లుగా ఉన్న భువనగిరి, ఆలేరు మున్సిపాలిటీలలో ఇప్పటికే అవిశ్వాసం పెట్టి కలెక్టర్ కు మెజార్టీ కౌన్సిలర్లు తీర్మానం కాపీలు అందించారు.

తాజాగా బీఆర్ఎస్‌కు చెందిన మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రివేఖరారెడ్డి పై అవిశ్వాస తీర్మాణం చేయాలని కౌన్సిలర్లు కలెక్టర్‌ను కలిశారు.

మొత్తం 12మంది కౌన్సిలర్‌లలో 9మంది కౌన్సిలర్లు కలిసి జిల్లా కలెక్టర్ హన్మంత్ కె జెండగేను కలిసి అవిశ్వాస తీర్మాణం కాపీని అందజేశారు. ఇందులో ఆరుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఉండడం గమనార్హం.

మరో ఏడాది గడువు ఉండడం, చైర్మన్ గతంలోనే కౌన్సిలర్లను నిర్లక్ష్యం చేస్తున్నారని బిఆర్ఎస్ అధికార సమయంలోనే ఓ సమావేశాన్ని సైతం బహిష్కరించారు. అప్పటి ఎమ్మెల్యే కిషోర్ ఆదేశాలతో అవిశ్వాసంకు తెరపడింది. తాజాగా మరోసారి అవిశ్వాస తీర్మాణం కాపీ కౌన్సిలర్లు కలెక్టర్‌కి అందజేయడంతో మోత్కుర్ మున్సిపల్ పీఠం ఎవరికీ దక్కుతుందని ఆసక్తి నెలకొంది.

2.73 మిల్లిగ్రాముల బంగారంతో గోరంత సైజులో అయోధ్య రామాలయం

హైదరాబాద్ జనవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలానికి చెందిన స్వర్ణకారుడు కపిలవాయి గోపి చారి కూడా రామయ్యపై భక్తితో తన స్వర్ణ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. కేవలం 2.73 మిల్లిగ్రాముల బంగారంతో గోరంత సైజులో ఆయోధ్య రామాలయం నమూనాను రూపొందించాడు.ంఎనీటప్పఎజీ ఎవఎజూశ్రీవ: అయోధ్య రామాలయంలో మరో రెండు రోజుల్లో అంటే ఈ నెల 22న శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో జనం ఎవరికి తోచిన రీతిలో వారు తమ భక్తిని చాటుకుంటున్నారు.శ్రీరాముడి పేరు మీద ఓ టాటూ ఆర్టిస్ట్ భక్తులకు ఉచితంగా టాటూలు వేస్తున్నాడు. ఓ ట్రస్ట్ వాళ్లు రామయ్య కోసం 12 లక్షల మంది నేసిన ప్రత్యేక వస్త్రాలను శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్టు వారికి అందజేశారు. కొందరు లడ్డూలు చేసి పంపుతున్నారు. మరికొందరు రాముడు, సీత, అయోధ్య ఆలయ నమూనాలతో ఆభరణాలను తయారు చేసి భక్తిని చాటుకుంటున్నారు.తాజాగా తెలంగాణ నుంచి నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలానికి చెందిన స్వర్ణకారుడు కపిలవాయి గోపి చారి కూడా రామయ్యపై భక్తితో తన స్వర్ణ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. కేవలం 2.73 మిల్లిగ్రాముల బంగారంతో గోరంత సైజులో ఆయోధ్య రామాలయం నమూనాను రూపొందించాడు.గోపి చారి రూపొందించిన ఈ అయోధ్య నమూనా 1.5 సెంటీ మీటర్ల ఎత్తు, 1.75 సెంటీ మీటర్ల వెడల్పు, 2.75 సెంటీ మీటర్ల పొడవుతో ఉంది. ఈయన గతంలో కూడా బంగారంతో ఎట్పంటీ వరల్డ్‌కప్ నమూనాను తయారు చేశాడు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి సూక్ష్మ నమూనాలను తయారు చేస్తానని చెబుతున్నాడు. గ్రామానికి చెందిన స్వర్ణకారులు గోపిని సన్మానించారు.

కళాసంస్థలయం శ్రీ త్యాగరాయ గానసభ
(ప్రముఖ కళాసంస్థల సంఘం సేవా సంస్థ)
యువ విద్యార్థి నాయకుడు, తెలంగాణ అభిమాని
ఫణి భార్గవ్ యాదిలో...
నగదు పురస్కారం
శ్రీ పగిడిపాల ఆంజనేయులు గారు
సీనియర్ జర్నలిస్ట్, సాక్షి
శ్రీ యం. రాఘవేందర్ రెడ్డి గారు
సీనియర్ ఎన్.టి.వి. జర్నలిస్ట్
కుమారి ఎస్. హెమలత గారు
సీనియర్ కరస్పాండెంట్, ఎ.బి.ఎన్.
ఆర్థిక సహకారం
సడియా బేగం గారు ఇంటర్ విద్యార్థిని
ఆత్మీయ సత్కారం : డా॥ వి. లత గారు నేత్రవైద్యులు
ముఖ్యఅతిథి : శ్రీ కె. రామచంద్రమూర్తి గారు ప్రముఖ సంపాదకులు
సభాప్రారంభకులు : డా॥ ఏనుగు నరసింహారెడ్డి గారు ప్రముఖ సంఘసేవకులు
సభాధ్యక్షులు : డా॥ యం.కె. రాము గారు పూర్వ సంచాలకులు, జవహర్ బాలభవన్, రచయిత
అతిథులు
లయన్. కళా వి.యస్. జనార్ధన్ మూర్తి గారు అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ
శ్రీ బైస దేవదాసు గారు సంపాదకులు, నేటినిజం దినపత్రిక
డా॥ రెంటాల జయదేవ గారు సీనియర్ జర్నలిస్ట్, రచయిత, సినీ విశ్లేషకులు
శ్రీమతి తులసి నృత్య గురువు (శ్రీ సాయి నటరాజ అకాడమి) మరియు
శ్రీమతి సుష్మా ఉదయ్‌మహంతి నృత్య గురువు, శిష్య బృందంచే నృత్య కార్యక్రమాలు
శ్రీమతి వేముల మంజుల లలితగీతాల గానం
24-01-2024 సా॥ 5.00 గం॥లకు, వేదిక : కళాసుబ్బారావు కళావేదిక, చిక్కడపల్లి.
శ్రీమతి కళాశారద దీక్షితులు, వ్యవస్థాపక కార్యదర్శి త్యాగరాయ గానసభ
డి. దయాకర్ రాజా, కన్వీనర్ 8978500443
ఎ.సురేందర్, స్థానిక కార్యదర్శి 9550512032
శ్రీమతి ఎ. పుష్పలత అధ్యక్షులు

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.